శ్రీరస్తు

# ప్రాణదానము

గ్రంథకర్త

కీ. శే. శతావధాని వేదుల సూర్యనారాయణ శాస్త్రి

ప్రకాశకులు

ఆకుండి లక్ష్మీ ముకుందమ్మ

(గ్రంథకర్త కుమార్తె)

మొదటి కూర్పు 1927

రెండవ కూర్పు 1979 సర్వహక్కులు ప్రకాశకులు

వెల : 2-00

ప్రతులకు :

అ. లక్ష్మి ముకుందమ్మ
8-24-65 సుబ్బారావు వీధి
గాంధీనగర్
కాకినాడ-4

# విజ్ఞప్తి

ఈ గ్రంథమును రచించిన శ్రీ. శ్రీ. వేదుల సూర్య నారాయణ శాస్త్రిగారు మా మేనమామ. వారు తెనుగు భాషా మరియు సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు,

రాబోవు కురుక్షేత్ర సంగ్రామములో అర్జునుని కౌరవ ప్రతాపములను పరీక్షించుట కొఱకు పురుషోత్తమునిచే కల్పింపబడిన జగన్నాటకమని ఈ గయోపాఖ్యానమునకు లోకములో ప్రసిద్ధి కలదు.

బంధుప్రీతిని చివరకు ప్రాణములపైన లెక్క చేయక శరణన్న వారిని అర్జునునివలె రక్షించు ఆర్తత్రాణ పరాయణ తత్వము లోకమున చాటుట-ఈ పుస్తకము యొక్క యుద్దేశ్యమై యున్నది.

అంతే గాక కూతురు, కోడలు, బావ, బావమరది అత్త మొదలైన వారి మనస్తత్వములు, స్వభావములు, భార్యపై భర్తపక్షమువారు చేయు పెత్తనము అంతు చక్కగ వర్ణింపబడినవి.

శ్లో॥ యత్రయోగేశ్వరః కృష్ణోయత్ర పార్థోధనుధరః
తత్ర శ్రీర్విజయోభూతిర్ధ్రువానీతిర్మతిర్మమః

ఎచ్చట యోగేశ్వరుడగు శ్రీకృష్ణుడును గాండీవధన్వి యగు అర్జునుడు ఉందురో అచ్చట స్థిరముగు రాజ్యలక్ష్మి విజయము, అభ్యుదయము, న్యాయము స్థిరముగనుండును. అట్టి నరనారాయణులకు సంబంధించిన కథ-'ప్రాణదానము'-చదివిన వారికి విన్నవారికి శ్రీకృష్ణపరమాత్మ సకల శుభములు కలుగజేయుగాక.

అడిగిన తోడనే పరిచయములు వ్రాసి యిచ్చిన ఆచార్య శ్రీ దివాకర్ల వేంకటావధానిగారికిని, శ్రీ బొమిరె రామచంద్ర శాస్త్రిగారికిని కృతజ్ఞతాభివందనములు.

కాళయుక్తి సం॥ర ఆకుండి సూర్యనారాయణమూర్తి
ఫాల్గుణ శు, ద్వాదశి



గ్రంథకర్త.

స్వర్గీయ వేదుల సూర్యనారాయణశాస్త్రి, శతావధాని.

శాకరపల్లి, తణుకుతాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.

# అభిప్రాయములు

డా. దివాకర్ల వేంకటావధాని ఎం. ఏ. (ఆనర్సు) పి. హెచ్. డి.,
పూర్వాంధ్ర శాఖాధ్యక్షుడు
ఉస్మానియా విశ్వవిద్యాలయము - హైదరాబాదు

శతావధానులు, సంస్కృతాంధ్ర మహాపండితులు నైన శ్రీ శ్రీ. వేదుల సూర్యనారాయణశాస్త్రిగారు రచించిన ప్రాణదానమను వచన గ్రంథమును చదివి యానందించితిని. ఇందలి కథ సుప్రసిద్ధమైన గయోపాఖ్యానమునందలి కథయే. శరణాగత రక్షణ పరాయణుండైన అర్జునుడు శాపోవరించిన వాగ్దానమును నిల్పుకొనుటకై తనకు ప్రాణము ప్రాణమైన శ్రీకృష్ణునితోఁ గూడ యుద్ధమొనరించి గయుని రక్షించిన వృత్తాంతమిందు చక్కగా వివరింపఁబడినది. ఇందలి యుద్ధాది వర్ణనములు పరిమితములయ్యు నతిమనోహరములుగా నున్నవి. అర్జునుఁడు, కృష్ణుఁడు, సుభద్ర, ధృతరాష్ట్రుఁడు, నారదుఁడు, గయుఁడు, మున్నగువారి శీలము లిందు చక్కగా చిత్రింపఁబడినవి. ఇందలి వచన శైలి సులభమై, బాలబాలికలకుఁగూడ సుబోధమై, నిర్దుష్టమై పఠితలకు చదివినకొలఁది చవులూరించుచున్నది. ఈ గ్రంథ మొకప్పుడు పాఠశాలలలో పాఠ్యగ్రంథముగాఁగూడ నుపయోగింపఁబడినది అది మరల ముద్రింపఁబడుచో నున్నత పాఠశాలలందలి విద్యార్థుల కత్యంతోపయోగకారిగా నుండి వారికి చక్కని భాషాజ్ఞానము నలవరించునని నా అభిప్రాయము. ఇందచ్చటచ్చట చేర్పఁబడిన చిత్రములు రమ్యములై హృదయాకర్షకములుగా నున్నవి.

పూర్వము సంస్కృతాధ్యాపకులైన ప్రసిద్ధి గాంచిన శ్రీ. శ్రీ. వేదుల సూర్యనారాయణశాస్త్రిగారిచే రచింపబడిన "ప్రాణదానము"ను గద్యోపాఖ్యాన వచన రచనమును, సమగ్రముగ చూచితిని. వీరి వచన రచన మృదుమధురము, సరళము, సుందరము, రసికజనానందకరము నై యలరారుచున్నది నిజముగా వీరి వచనరచన, యుభయభాషాధ్యాపకత్వమును స్ఫురింపజేయుచున్నదని నొక్కి వక్కాణించెదను వీరియెడ, కొన్నిచోట్ల కవిసంప్రదాయసిద్ధమై యలరారు నలతి యలతి యచ్చతెనుంగు పదజాలంబును, మఱికొన్ని స్థలంబుల కృష్ణార్జున సమరసన్నాహోత్సాహముతో తులదూగు సరస సంస్కృత దీర్ఘసమాసోత్సాహమును జత పరచి యున్నారు వీరి వచన రచన యించుమించుగ శ్రీ చిన్నయ, నన్నయల రచనల ననుకరించుచున్నదని చెప్పవచ్చును. అచ్చటచ్చట నైతిక భావంబులను, సుభద్రాదేవిచే, ద్రౌపది దేవిచే, వీరార్జునునిచే, చక్కగా నాటించి, రసికవతంసుల నానందడోలికలలో నూగించుట యిందలి ప్రత్యేకత. శరణాగత రక్షణయే పరమ ధర్మంబని, ఆ ధర్మోచితమగు కథావస్తువును సేకరించుకొనుటచే రచయిత ధర్మనిష్ఠాగరిష్ఠుడని తెలియవచ్చును. ధార్మికము, నైతికమునైన యీ రచన లోకమున చిరస్థాయిగ వెలుంగుగాక.

కాళయుక్తి సం॥ర — నమిలె రామచంద్రశాస్త్రి

ఫాల్గుణ శు॥ ద్వాదశి — M. A. B. O. L. (సంస్కృతము)

# కథాసంగ్రహము

కృష్ణుం డుద్యానవనంబునకేగుట, ఉద్యానవనవర్ణనము, అచ్చట సరోవరంబునఁ గృష్ణుండు స్నానమాచరించి సూర్యున కర్ఘ్యమిచ్చుచుండ నాతని యంజలియందు నొక యుమ్మి యాకసంబునుండి పడుట.

అంతఁ గృష్ణుఁడు కోపించి యుమిసిన గయుని చంప శపథముసేయుట ఈవృత్తాంత మాకాశవాణివలన విని గయుండు బ్రహ్మేశ్వరులను రక్షింపుడని ప్రార్థించి వారివలనఁ గార్యముగానక యర్జునునకడకేగి రక్షింపుమని వేడుట అందుల కర్జునుఁడంగీకరించుట. కృష్ణుండీసంగతి తెలిసికొని తన ప్రతిజ్ఞ నర్జునుని తెలియఁగించి గయుని విడువుమని రాయబారంబు పంపుట. అంత సత్యసంధుఁడగు నర్జునుఁ డాడినమాట దప్పుట కంగీకరింపక కృష్ణునాజ్ఞ నిరాకరించుట. అంత గృష్ణుఁడు కోపించి యర్జునునితో యుద్ధముసేయనేగుట. అంతఁ గృష్ణార్జును లిరువురును యుద్ధము చేసి యొకరినొకరు గెలువలేకపోవుట. అంత శంకరాదులు సాక్షాత్కరించి కృష్ణార్జునుల యుద్ధమును మాన్పుట. అంతఁ గృష్ణార్జునులు గయుని కాపాడుట. పిదపఁ గృష్ణుఁడు, శంకరాదులు నర్జునుని పరాక్రమమునకు సంతోషించి వరంబులనిచ్చి వెడలుట.

# ప్రాణదానము

## ప్రథమ భాగము.

శ్రీకృష్ణుడు సజ్జనులను రక్షించును. దుర్జనులను శిక్షించును. పాపంబులను నశింపఁజేయును. పుణ్యంబులను వృద్ధిపఱచును. వీనికి వసుదేవుఁడు తండ్రి. దేవకీదేవి తల్లి. బలరాముఁడన్న. సాత్యకి తమ్ముఁడు. రుక్మిణీ సత్యభామాదులు భార్యలు. వీరందఱితోను కృష్ణుండు ద్వారకానగరంబున సుఖంబుగ నివసించుచుండును. ఇట్లుండ కృష్ణుఁడొకనాఁడు ఉద్యానవనంబున కరిగెను. వీనితో నన్నదమ్ములును, భార్యలు, మంత్రులు, హితులు, సామంతులు, పరిచారకులు నరిగిరి. ఆయుద్యానవనంబనేక మహీరుహంబులచేవిరాజిల్లుచుండును. ఆవృక్షంబులు పూలతోడను గాయలతోడను, పండ్లతోడను నిండియున్నవి. కోవెలలు, గోరువంకలు, చిలుకలు, మొదలగు పక్షులు పల్లవంబులను, ఫలంబులను దినుచు సంతోషంబుతో శ్రావ్యనాదంబులం జేయుచుండును. మందమారుతంబులు పుష్పములం దాకుచు బరిమళంబులఁ గుమ్మరించుచుండును. ఆ యుపవనంబున ననేక కాసారంబులు గలవు. ఆ చెఱువులు మధురోదకంబులచే నలరారుచుండును. ఉత్పలంబులును, గమలంబులును, శ్వేత నీల కమలాకరంబునందు విలసిల్లుచుండును ఇంతియ కాక రాజహంసలు తామరతూండ్లు భక్షించుచు నా సరోవరంబుల మోదంబుతో నీదుచుండును. మత్స్యకూర్మాది జలచరం

లును కూడ నా కమలాకరంబుల నుల్లాసంబులతో నోల లాడుచుండును. మకరందంబుల గ్రోలుచు చంచరీకంబులు ఝుంకారంబు లొనర్చుచుండును. ప్రవాళగుంభా లతాకుళా వనంబున వల్లిబిల్లిగ నల్లుకొని కనులకు విందయుందనుం గలిగించుచున్నవి. వేయేల? ఆ యుద్యానవనంబెల్ల కలుముల కాలవాలంబయి నందనవనంబువలె గ్రాలుచుండును.

కృష్ణుఁడా యుద్యానవనంబున నొకనాడు భార్యలతోడను, బంధువులతోడను, సంతోషంబుగ విహరించుచుండును. మఱియొకనాడు సరోవరంబున జలక్రీడల నాడుచుండును. ఇట్లు జరుగుచుఁ గృష్ణుం డొకనాడు ప్రాతఃకాలంబున మేల్కాంచి దంతధావనాది కృత్యంబుల నెఱవేర్చెను. తరువాత స్నానసంధ్యాద్యనుష్ఠానంబు లాచరింప నొక కాసారంబున కరిగె. ఆ తటాకంబునందున్న కమలంబులను, కలువపూలను, కలహంసలను, చక్రవాకంబులను గనుగొని యతులానందమునానందమొందెను. జలదేవతకు నమస్కరించి యథావిధిగ స్నానమాచరించెను. చలువచేలంబుతోడ దడియారునట్లు శిరోజంబులఁ దుడిచికొనెను. సోమునందిలకంబు దిద్దుకొని స్వరయుక్తంబుగ సంధ్యావందనం బాచరించుచు నంజలిపుటంబున నుదకంబు నుంచుకొని సూర్యున కర్ఘ్యంబిచ్చుచుండెను. అంత నంజలియందు నొక యుమ్మి మింటనుండి పడెను. కృష్ణుండందులకు మిక్కిలి యలిగెను. కోపంబుచేఁ గన్నులనుండి నిప్పులు రాలుచుండెను. అంత "ఓరీ! ఎవ్వడవురా? నేను సూర్యున కర్ఘ్యమిచ్చుచుండ నా యంజలియందు నీవీపని నొనర్చితివి? నీకింత పొగరేల? ఓరీ? యభాగ్యుఁడా! ఓరీ నీచుఁడా? నీకుం గాకు

సమీపించినదిరా! నాకట్టి యపకారంబొనర్చిన నిన్నిప్పుడ చంప కుందునా?" అని కృష్ణుండు పలుకుచుండెను.

తరువాత "నో" యదునందనా? నీయుంటియందు ఉమిసినవాఁడు గంధర్వుఁడు. ఇతఁడు మణిపురంబునకు రాజు. వీని పేరు గయుండు. ఇతని మంత్రిపేరు సుదంతుడు. ఇతఁడమిత బలవంతుఁడు. గుణవంతుఁడు. పూజ్యుఁడు. బ్రహ్మదేవుని భక్తిఁ బూజించి యనేకవరంబులఁ బొందినవాఁడు. ఈశ్వరుని దపంబుచే మెప్పించి యనేకాస్త్రంబులఁ గైకొనినవాఁడు. దిక్పాలురచేఁగూడ గప్పంబులఁ గైకొనుచున్నాఁడు. ఇతఁడింకననేక సద్గుణంబులు గలవాఁడు. కాని హిరణ్యగర్భుని వరప్రభావంబునఁ దేవతలందఱు ప్రాయంబుగఁ దలఁచుచున్నారు. ఈ గంధర్వుడు దేవ గంధర్వులు సేవించుచుండ విమానంబు నధిష్ఠించి యాకాశమార్గంబునం బోవుచు నీదోసిలియందుమిసె. ఇప్పుడీ గంధర్వుండు బ్రహ్మను సేవింపఁ బనుజూమీ! అని బలదేవత పలికెను.

పిదప చక్రాయుధుండు సక్రోధుడయి; "ఓ బలరామా! ఓ సాత్యకీ! మహారాధియగు నీ గయుని జంపక మానను. వినుడు. నా ప్రతిజ్ఞ వినుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరాదులు వీనిని రక్షింపఁ బ్రతిజ్ఞంచేసినఁ జేయుదురుగాక? ఎల్లదిక్పాలు రీతని పాపోయ్యంబుఁ జేయవచ్చిన వచ్చెదరుగాక! త్రిలోకంబుల వీగయుం డెందుదాఁగినను దాగుఁగాక! వీనింబట్టి ఖండించి తీరుదును. దుర్భాగ్యుని, దుష్టుని. దుష్టుని, దురవివేక మాన్యుని, దుష్టుని వధింపకున్న నాచక్రమేల? నాపరాక్రమ

మేలి నా ప్రతిజ్ఞ యేల? నేనింక దేహము విడుతునుగాదు. అంత ముజ్జగంబులు మీదబడ్డను ఇంకను గయునిచే చంపుచున్నాడను



శ్రీకృష్ణుడు

చంపుచున్నాడనని" నిర్ణయంబుగ గంభీరంబుగ బలికెను. ఇట్లు పలికి కృష్ణుండు మరల స్నాన మాచరించి శుచియై సహస్రాంశునకు అర్ఘ్య మొసంగుచుండెను.

అంత "నా గయా? వాసుదేవుండు నిన్ను జంప ప్రతిన నొనర్చినాడు. దీని నెవ్వడు దప్పింప జాలడు. కావున నీశ్వరుని

పాలింటో? బ్రహ్మదేవుని సాన్నిధ్యంబునకో? పొమ్మ" నియాకాశ వాణి పలికెను. దానిని విని గయుండు మహాభయంబునొంది "ఓయాకాశవాణీ! శ్రీకాంతుండూరక నన్ను వధింపనేల?



గయుండు

నేనాతనికింగా వించినయపచారమేమి? నా దోషమేమి? నా నేరమేమి? నేనిప్పుడు సరోజసంభవుని సేవించుటకుగదా పోవుచుంటిని. ఇంతుంతప్పేమి? లోకోపకారియగు కృష్ణుండు నన్నుం జంపి నాకును నావారలకును మహాపకారంబు గావింపనేల? సంగతినవిస్తరంబుగనె తెలింగింపుము" ని ప్రార్థించెను. మరి యంతట శ్రీకృష్ణుడు తామున కర్ణంబు దోసంగుచుండ నాకణి

యంబులలో నిక్షిప్తం చొనర్పుము. అదియే నీ కోరకు అదియే నీ యుపచార"మని యాకాశవాణి పలికెను.

ఆకాశవాణి వాక్యంబుల నాకర్ణించి గయుండు తనదు కంపితాంగుండై విచారముతో హీనశేషంబుతో సత్యలోకం బునకేగి కమ్మలనిరోధ సత్యాంతపంబా పంబున బ్రహ్మసదనం బున కటిగె అట్టిగయుండునర్త ముహూర్తంబోడను, గంధర్వ గణంబులతోడను సేవింపబడుచున్న వాడౌ హిరణ్యగర్భుల సమా ముంటు పంబుపంగాచి సాష్టాంగదండప్రణామంబులాచరించెను. బ్రహ్మదేవునియందు మనంబునిలిపి "మహాదేవా! నీవు జగంబుల నిర్మింపం గర్తవు నిఖిలసురలకు నగ్రజుండవు హరితో దసమా నుండవు దీనులకురక్షకుండవు" అని యనేకవిధంబుల స్తుతించెను. మఱియు గృష్ణుండు చేసిన ప్రతిజ్ఞ నెఱింగించి రక్షింపుమని పరోబసంతవునిం ప్రార్థించెను.

అంతటంబరమేష్ఠి వెలుగంది "యోగయా! అహామదే వుండన సామాన్యుండుగాడు. సాక్షాన్నారాయణాంశ సంభూతుండు. దశావతారంబుల దాల్చిన శక్తిసమన్వితుండు. సకల మాయలకు నాధారణంబు చతుర్దశ భువనాధీశ్వరుండు, విశ్వ సంరక్షణంబునోఅకు అర్పించిన శ్రీకాంతి. ఆ మహామహాపుని ప్రతిజ్ఞను మరలింప నింద్రాదిదిక్పాలురు, సురగరుడోరగాదులు గూడ సమర్థులు. నేను వశక్తుండను. కావున నీశ్వరుం ప్రార్థింపుము పొమ్ము"ని యానతిచ్చెను గయుండు బ్రహ్మదేవునికి భక్తితో నమస్కరించి యీశ్వర సందర్శంబునకై కైలాసంబు కరిగె.

కైలాసంబున శివునికి దేవతలు గొలుచుచుండిరి. మునులు సేవించుచుండిరి. విఘ్నేశ్వరుండు భైరవుడు కుమారస్వామి మొదలగువారు ముద్దుమాటలం బలుకుచుండిరి. అంత గయుండు పార్వతితో నవరత్నసింహాసనంబున గూరుచున్న చంద్రశేఖరుం జూచి ప్రణమిల్లెను. "ఓ దేవదేవ! నీవు వేదాంతవేద్యుండవు. కైలాస సంచారుండవు. సకలముని సేవితుండవు. దుష్టశిక్షకుండవు. సాధుసంరక్షకుడవు సర్వాంతర్యామివి. మృత్యుంజయుండవు శూలపాణివి, సర్వజ్ఞుడ"వని స్తుతించెను. పిదప నా యీశ్వరుండు గయునింజూచి "ఓ రాక్షసాగ్రేసరా! యీనాడు నీముఖంబున సంతోషచిహ్నంబులు లేవు. దుఃఖలక్షణంబులే కాన్పించుచున్నవి. కారణంబేమి?" యని యడిగెను. గయుండు జరిగిన సర్వంబును విన్నవించి "ఓ దేవా! యరక్షకుండవగు నన్ను రక్షింపుము" అని వేడుకొనెను. "ఓ గయా! నీవు కోరిన కార్యంబు నాకసాధ్యంబు. ఆ కృష్ణునకును నాకును నావంత భేదంబులేదు. అతండును నేనును గలిపించిన లోకంబులన్నియు నశించును. ఆ కృష్ణుండు మనుష్య సామాన్యుండు కాడు; అతడు నారాయణాంశ సంభూతుండు, సర్వజ్ఞుండు, నిర్గుణుండు, అతని ప్రతిజ్ఞను మాన్ప నాకు శక్యంబు కాదు. కాన నీవేగి నా యపరాధంబు క్షమింపుమని యా మురారి పాదసరోజంబుల గొల్వుము అతడే నిన్ను దప్పక క్షమించును" అని గయునితో శంకరుడు పలికెను.

గయుండు శూలివాక్యంబు లాలించి కైలాసంబును విడిచిపోవుచు దిక్కుతోచక గూరుచుండి "అయ్యో! ఇక నాకు దిక్కెవడు! బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురును

సమానులని పండితులు పలుకుదురు. ఈ పండితు లిట్టుల యన్య తంబులు పలుకవలయును ?) త్రిమూర్తులు సముత్తైనతో నన్ను బ్రహ్మేశ్వరు లేల రక్షింపకపోవుదురు ? కాన బ్రహ్మేశ్వరుల కంటె నీ కృష్ణుడె గొప్పవాడని యనవలయును. విద్వాంసు లిట్లు కల్లలాడుటకు వారి సొమ్మేమి పోయినదో కదా? ఇట్లుం మోసము చేయవలయును! ఎవ్వడు గొప్పవాడో! వానినే గొప్పవాడని చెప్పరాదా! కానిమ్ము. నాకింక మరణంబు తప్పదు నన్ను రక్షించువారీ త్రిలోకంబులను లేరు. కృష్ణుండు గాక బ్రహ్మేశ్వరులకంటె బలపరాక్రమవంతు డీ జగంబున గలరా వారలే కృష్ణుని గెల్వలేరుగదా! ఇంక కృష్ణుని గెల్వ వారెవ్వరు ? నన్ను రక్షించువారెవ్వరు ? నాగలోకంబున కేగి దాగుదునా! అయ్యో! నేనెంత వెర్రివాడను. అక్కడ విష్ణు భక్తుండగు బలిచక్రవర్తి నన్ను బంధించి కృష్ణున కీయ కుండునా! పోనిమ్ము, నాకేమి! సముద్రంబున దాగుదును. కటకటా! ఏమిటు చెట్లకలదు బట్టుచున్నవి. ఆసముద్రుండు విష్ణునకు మామగదా! నాకాతడెట్లు మేలుచేయును! ఏమిసేతు! ఏ యద్రిగుహలోనైన దాగుదునా! నన్నెవ్వరు కనుగొన గలరు. ఓహో! నేనెంత పొరపాటు పడుచుంటిని? కృష్ణుడు సింహావతారంబున నద్రిగుహలలో సంచరించుచున్నాడుగదా? అక్కడ నన్నాతడు బ్రతుకనిచ్చునా? ఇంత విచారమేల? తక్షణం ఆకాశంబున కేగి దాగుదును. నాకేమి లోపము! ఆ కృష్ణు డాకాశంబున కెట్లు రాగలడు? హా! హా! నేనెంత మూర్ఖుడను? సవితృమండల మధ్యవర్తి నారాయణుడని పెద్దలు చెప్పుచున్నారుకదా? నేనాకాశంబునకు బోయిన, సూర్యమండ

ఉన్న నెందున్న యా కృష్ణుడు నన్ను జంపకుండునా? అయ్యో! ఇంక నే నెక్కడ దాగుదును? సర్వవ్యాపకుండగు నా కృష్ణునకు తెలియరాని చో టెక్కడ? పోనిమ్ము నిటలాక్షుని మాటలను నమ్మి విష్ణుసన్నిధిం జేరుదునా! ఎంత వెఱ్ఱివార లైన శత్రుసన్నిధానంబును జేరుదురా! చేరిన నేమంబు నను గూరునా? సింహులకై పెద్దపులిం జేరు మేకలును, పాము లం దాచుకొనుటకై దొంగవాని నాశ్రయించు మందమతులును, పగవానిని రక్షింపుమని ప్రార్థించు మూర్ఖులును లోకంబున నుందురా? ఉండినను వారు క్షేమంబును గాంతురా? కావున కృష్ణునిం జేరరాదు. చేరిన కార్యమేని రాకుండునా? చేతు లంటుకొనిన తరువాత విచారించుట వెఱ్ఱితని. నేను తొందరపడి కృష్ణునిం బొందిన కోపముచే నన్నాతడు తప్పక చంపును. కటకటా! బ్రహ్మదేవుం డొసంగిన వరంబులన్నియు నిష్ఫలమ నర్థంబులయ్యెను గదా! అక్రూరకురాని వరంబు లెన్నియున్న నేమి ప్రయోజనము! అయ్యో! ఈ వార్త నా తల్లిదండ్రులు విన్న నెంత దుఃఖింతురో? కటకటా? విధి నెవ్వడు దాట గలఁడు! పూర్వకర్మఫలంబను భవింపక తప్పునా? అర్ధనిమేషం బేని యెడబాయలేని భార్య దుఃఖంబుం జెప్పనలవియునా! సుతులెంత దుఃఖింతురో! కేడింక నాకు నిర్యాణంబు తప్ప దని" విచారించుచుండెను అంత ఫాలంబున నూర్ధ్వపుండ్రంబు మెఱయ నష్టాక్షరీమంత్రంబు జపించుచు చిరస్మృత కర్పూర శరీరుండగు నారదుండు గయునిదగ్గఱ కరుదెంచెను. గయుం డుచిత సత్కారంబులఁగావించి నారదునిచరణంబులకు నమస్క రించెను. నారదుండు గయునిఁజూచి "ఓయీ గయా? యేల

విచారించుచుంటివ"ని యడిగెను. గయుండు నారదునితో విచారకారణంబు సవిస్తరంబుగ చెప్పి 'ఓయీ మునీంద్రా! నేను బ్రతుకు నుపాయంబును చెప్పి రక్షింపుమని" ప్రార్థించెను. అట్లు ప్రార్థింప నారదుండు దయార్ద్ర హృదయుండై



నారదుండు

"ఓ గంధర్వా! దీనికి నీవింత విచారింపనేల? నీ కణుమాత్రంబును భయంబులేదు పాండురాజ కుమారుండగు ధర్మజుండు

కొండొక కారణంబున ద్వైతవనంబున సహోదరులతోడను, ద్రౌపదితోడను ధౌమ్యునితోడను నివసించుచున్నాడు. నీ వాతనికడకు బోయి శరణుము. నిన్నర్జునుండు నిస్సంశయం బుగ రక్షించు"నని పలికెను.

అంత గయుండచ్చెరువంది "ఓయీ నారదా? ఏమి యీ వింత మాటలు? శంకరాదులే నన్ను రక్షింపలేక యా కృష్ణునిం బ్రార్థింపుమని నా కానతిచ్చిరిగదా? మనుష్య మాత్రుండయిన యర్జునుండు నన్ను రక్షింపఁగలఁడా? ఒకవేళ రక్షింపఁగలుగుగాక? ఆ యర్జునుండు కృష్ణునకు మేనత్త కొడుకుగదా? బంధువిరోధంబున కంగీకరించి యాతడు కృష్ణునితో బోరునా? మేనత్త మేనమామ బిడ్డలకుఁ బోరు గలుగుట యసంభవముగదా? రక్షించుట యట్లుండ, నా యర్జునుండు బంధుస్నేహంబుచే నన్నుఁబట్టి కృష్ణున కొసంగు నేమోకదా? నేనెట్లు మీ వాక్యంబుల నమ్ముదునని" యడిగెను.

అనంతరంబ నారదుండు, "మణిదంతపుత్రా? యా యర్జునుని హరిహరాదులైనను గెల్వలేరు. భూభారంబును మాన్ప కృష్ణార్జును లిరువురు నారాయణాంశంబు వలన జన్మించిరి కాన వీరిలో నొకని కొక్కఁడు దీసిపోవువాడు కాడు. కృష్ణుని ప్రతిజ్ఞ కడ్డమై నిన్ను రక్షించువాఁడీ యర్జునుండొక్కఁడే! అతఁడు పాశుపతాది దివ్యాస్త్రంబులఁదాల్చి రణరంగంబున నిలిచినాగువాఁడెవ్వఁడు? యాదవుల నెల్లంగెలిచి సుభద్రం దెచ్చిన ప్రతాపశాలి. సమరంబున రాజలోకంబు నెల్లజోడించి కప్పంబులఁగైకొను ధీరాతిధీరుండు. శంకరుని

మెప్పించి పాశుపతాస్త్రంబుల సంపాదించిన మేటివిలుకాఁడు, దిక్పాలకుల వలనదివ్యాస్త్రంబుల స్వీకరించిన బలశాలి. ఖాండవవనంబునగ్ని దేవునకిచ్చిన చండశాసనుండు. కాలకే యాది రాక్షసులఁజంపిన ధీరుండు నీయర్జునుండే సుమీ! ఇది గాక యాతఁడు న్యాయంబును వదలని సత్యశాలి. తుచ్ఛం వలె నన్యాయంబుల కొడిగట్టి బంధు పక్షంబున నుండువాఁడు కాఁడు. పరమధార్మికుండు. కృష్ణుఁడు వీనికి బావయేయగు గాక! నిన్నుం జేఁబట్టిన తరువాత నా యర్జునుండు మారు మాటాడునా? కృష్ణున కిచ్చునా? ఏమి సేయచ్చు? ఆ ఫల్గునుండు సర్వసామాన్యుఁడు కాఁడు లేని పోని సంశయంబులంబొందక యర్జునుని సన్నిధికేగి రక్షింపుమని ప్రార్థింపుము వేగపొమ్ము" నిచెప్పి వెడలిపోయెను. గయుండంత సంతసించి బంగారు నర దంబు నధిరోహించి ద్వైతవనంబున కఱిగె.

అట్లు గయుండు ద్వైతవనంబుఁ బ్రవేశించి భాసురా కారంబుతోడను, పూర్ణచంద్రముఖంబు తోడను, గాండీవభూ షిత భుజదండంబుతోడను, త్రిపుండ్రాలంకృత ఫాలంబుతో డను, నేత్రపద్మంబులతోడను, మహేశ్వర వరభక్తితోడను, జగదేక వీరతతోడను, సర్వశుభలక్షణంబులతోడను, విలసిల్లు నర్జునుంజూచి నమస్కరించెను. అట్లు నమస్కరించి "యో మా హానుభావా! పేదవాఁడు పెద్దనిక్షేపంబు గాంచినట్లును, చక్ర వాకంబులు సూర్యుని సందర్శించినట్లును, చాతకంబులు జల దంబులను బొందినట్లును, చకోరకంబులు చంద్రునింగనుగొన్న ట్లును భయార్తుండనగు నేను మిమ్ముఁజేరి సంతోషించితిని. ఓ పరమదయామయా రక్షింపుము, రక్షింపుము" అని

ప్రార్థించెను. అదివారవంబుల నాకర్ణించి యర్జునుండు "పురుషవర్యా! వెఱవకుము, వెఱవకుము. రక్షించెదను. రక్షించెదను త్రిమూర్తులేతెంచినను, దిక్పాలురరుదెంచినను, గంధర్వులు వచ్చినను, యుద్ధంబునగెల్చి నా ప్రాణంబు లున్నంతవఱకు నిన్నుఁ గాపాడుదును. వెఱవకుము. శరణమనువానిని రక్షింపని నా బ్రతుకేల! తప్పక రక్షించెదను. నమ్ముము నామాట త్రికరణశుద్ధిగ నమ్ముము అని గయునోదార్చి ఓ పరమ పురుషా! ప్రయాణాయాసంబు లేకుండెనేని మీ కెవ్వనివలన భయంబు కలిగెనో! మీయూరేదియో! పేరేదియో! వచింపు" మనియడిగెను. గయుండునంతోషించి 'ఓ ప్రాణరక్షకా! శ్రీ మూలంబున నింక బ్రతికితిని. ప్రయాణాయాసం బంతయు నిప్పుడ తగ్గినద"ని నిజవృత్తాంతంబంతయుఁ బాకశాసని కెఱింగించెను.

గయుని వృత్తాంతంబు విని యర్జునుండు డోలాయమానమానసుండై అయ్యో! మొదట నీతని యుదంతంబు తెలియక మోసపోతినే? ఇప్పుడు మహాప్రమాదము సంభవించినది. కోరదగ న్యాయంబుగాఁ బ్రవర్తించుచున్న శ్రీకృష్ణునకు నాకును నేఁడీగయునివలన యుద్ధము సంభవింపఁబోలును. కటకటా! యెంతతొందర పడితిని? అస్త్రశాస్త్రపారాయణత నన్నెంత వేగిరపెట్టినది? వెనుకముందు లాలోచింపక ప్రతిన పట్టితినే? ఆ మహావీరుండగు దేవకీనందనుండు సమరాంగణంబున నిలచిన నింద్రాది దిక్పాలురైనం దోఁగం గలుగుదురా? ఇది యట్లుండ లాక్షాగృహంబునఁ గాపు తప్పించి మమ్ముల రక్షించినాఁడు నిండుకొల్వులో మానభంగము కాకుండ ద్రౌపదికిఁ జీరలొసంగి

మా పేరు నిలిపినాఁడు. విషబాధితుండగు మాశీముని రక్షించి నాఁడు వేయేల? ఏవేళ తలంచిన నావేళ వచ్చి మా కనేకోపకారంబుల సలుపుచున్నాఁడు. అట్టి శ్రీకృష్ణునితో వృధా వైరము తెచ్చుకొంటినే? అయ్యో! ఏమిట్లనుకొనుచుంటిని? శరణన్నవానిని రక్షించుట క్షత్రియధర్మము కాదా? నే నక్రమంబునకు వడిగట్టి యీ గయుని విడిచితినేని యెల్లలోకంబులు నన్ను నిందింపవా? ఆడినమాట తప్పుట సజ్జనలక్షణమా? ఆడి తప్పినవాఁడధమాధముండు. అట్టివానికి మహారౌరవంబు సంభవించును. ఇట్లుండ నీ గయుని విడుతునా? కృష్ణునితో విరోధింతునా? తుల్యబలవిరోధము సంభవించినదిగదా! ఏది యెట్లయినను కృష్ణునితోఁ గయునిఁ గాపాడుదును. నా మనంబు దీనరక్షణంబువైపునకే మ్రొగ్గుచున్నది. బంధువిరోధంబునకు భయపడి న్యాయంబు తప్పుదునా? తప్పిన మేలు కలుగునా? యని తనలోఁదాను పలువిధంబులఁ దలపోసికొని గయునిం దోడ్కొని యుధిష్ఠిరుఁడు మున్నగు సహోదరుల పాలికిం జని ధర్మరాజునకు మ్రొక్కి కరములుమోడ్చి నిలుచుండెను. భీముం డంత "[illegible]? నీవెప్పుడును దుఃఖంబు నెఱుంగవు. ఇంద్రాది సురులుగూడఁ బోరున నీకు వెఱతురుగదా? యీ లోకంబున నిన్నెదిరించువారు లేరు. ఇట్లొప్పినను నీవేలో, నేఁడీలాగున ఖిన్నుండ వయితివి. కారణంబేమి? నీదగ్గఱనున్న యీ నూతన పురుషుం డెవండు! ఏమిపనికై వచ్చినాఁడు? కూరుచుండి సవిస్తరంబుగ తెలియింపుము"ని పలికెను.

అంత నర్జునుండు జ్యేష్ఠసహోదరుని యానతిఁగొని గయునితోఁగూడ గూర్చుండి "అయ్యా? యన్నలారా!

యీతండు మణిపురంబునకు ఱేఁడు. వీనిపేరు గయుండు. కృష్ణుండు గయుని జంపెదనని ప్రతిన యొనర్చె. నేను రక్షించెదనని ప్రతిజ్ఞ యొనర్చితిని. కృష్ణునితో నకారణ వైరంబు దెచ్చుకొంటిని. ఇదియే నా విచారకారణంబ"ని విన్నవించెను. "తమ్ముఁడా! దీని కింత కుందనేల! నీ వాచరించిన యక్రమంబేమి! క్షత్రియోచితంబగు కార్యం బొనర్చితివి. నమ్మినవారికిఁ గీడు గలిగించితిమేని లోకనింద్యుల మగుదుము. నరకబాధితుల మగుదుము. కావున గయుని రక్షింపక విడుచుటకు మనసొప్పకున్నది. దుర్యోధనుండు మన కొనర్చు నపకారంబుల నివారించి మహోపకారంబులఁ జేయు సజ్జనునితో, నేవేళ దలంచిన నావేళ వచ్చి కంటికి ఱెప్ప కాచినట్లు మనల రక్షించు బాంధవునితో వైరంబును, తల్లిదండ్రులును, గురుండును నగు మేనమామతోఁ గృష్ణునితో నిష్కారణ వైరంబు దెచ్చుకొనుటకును చిత్తమంగీకరింపకున్నది. వెనుకకు వచ్చిన నూయిగను ముందునకు వచ్చిన గోయిగను నున్నది. అయినను గాకున్నది గాకమానదు. దైవయత్నంబును దప్పింప విధాతకైన శక్యమా?

శత్రుతపనా! నీవు విచారింపకుము. ఎట్లయినను శరణార్థి రక్షాపేక్షాయత్తులమగు మనకు గయుని రక్షించుట న్యాయము సుమీ!" యని ధర్మరాజాది సహోదరు లేకవాక్యముగఁ జెప్పిఁ కిరీటికి ధైర్యంబు గఱపి గయుని రక్షించుటకు నిశ్చయించుకొనిరి.

గయుని సంహరింప నుద్యుక్తుండయిన కృష్ణుఁడు తన శత్రువు కిరీటి శరణుపొంది ధర్మరాజాదులకడ ద్వైతవనం

అన మున్నట్లు తెలిసికొని సకల సద్గుణ శాలియగు భగవంతుని చాలించి "ఓ భగవంతా! మనకు మహోపకారియగు గయుండు నా పాద శరణంబునొంది యున్నవాఁడట గాన నీవచ్చటికి వేగముగని ధర్మరాజాదులతోడను, ధౌమ్యులతోడను, ద్రౌపది తోడను, గయుని నిమ్మని నా వచనంబులుగఁ జెప్పి యా గయు నచ్చటికిఁ దోడ్కొని రమ్మ"ని పంపించెను.

పిదప భగవంతుడు వేగంబుగ ద్వైతవనంబునకుం జని చతుస్సముద్రంబులవలె నున్న నలుగురు సోదరులతోడను, ధౌమ్యులతోడను, మునీంద్రులతోడను, పరివేష్టింపఁబడిన ధర్మరాజుం జూచి నమస్కరించెను ఆ సమయంబున ధర్మరాజు భగవంతు నాలోకించి యర్ఘ్యపీఠంబునఁ గూర్చుండ నియోగించి "ఓయీ భగవంతా! ద్వారకాపురంబునుండి వచ్చితివా? రామకృష్ణులును, వారి భార్యలును, బంధుమిత్రులతో క్షేమంబుగ నుండిరా?" యని ప్రశ్నించెను. భగవంతుండా మాటలు విని "ఓయీ మహాత్మా! మీ దయచే నందఱు క్షేమముగ నుండిరి. కృష్ణుండు మీ క్షేమసమాచారంబు తెలిసికొనమ్మనిన ద్వారకానగరంబునుండి యిచ్చటికి వచ్చితిని. మీరందఱు సుఖముగ నున్నారుగదా?" యని మరలఁ బ్రశ్నించెను. ధర్మరాజంతయు సంతోషించి "భగవంతా! యా మాధవుని కృపాపాత్రులమగు మాకు సుఖంబుల కేమిలోటు? అందఱము సుఖులము. ఆ కృష్ణుఁడే మాకు దైవము అతఁడే మాకు తల్లిదండ్రులు, ఆ మాధవుఁడే మాకు విభుండు ఆ దేవకీనందనుఁడే మాకు సర్వబంధువులు సుమీ! యిట్లు మా బావతోఁ జెప్పుమ"ని సముచితంబుగఁ బలికెను.

వేగవంతుం డర్జునునింజూచి, "పుణ్యాత్మా! యా కృష్ణుఁడు నీ కనేకోపకారంబులు చేసినాఁడు. అయినను నీ విందుకు తలంపక కృష్ణునకు మహాపకారియగు గయుని రక్షించెదనని ప్రతిన బట్టితివి. కృష్ణునితోఁ గలహింపఁదగదు. స్థిర ధర్మ్మురా! కావున గయుని విడచి శాంతుఁడవై యుండుము! నీ వుప కృతికి మెచ్చి కృష్ణుండింకను నీ కనేక లాభంబులు గలిగించును. ఈ సంగతులు సహోదరసమూహంబున కెరింగించి గయునిఁ దోడితెమ్మని కృష్ణుఁడు నన్ను బంపెను [illegible] నే వచ్చిన ముఖ్యకార్యమిదియే" యని చెప్పెను.

ఈ మాటలు విని యర్జునుండు "వేగవంతా? [illegible] వంటా? ఏమి! కృష్ణునితోట విరోధములు తెలుపదా? ఎట్టి తైనను ధర్మ్మకార్యంబునకుఁ బ్రోత్సహింపవలయునుగాని యధర్మ్మకార్యంబునకుఁ బ్రేరేపింపఁదగునా? ఈ గయుండు భయార్తుఁడు. ఇతఁడు నన్ను శరణుజొచ్చెను. నేను రక్షించెదనని ప్రతిజ్ఞ గావించితిని. ఇప్పుడు ఇందు మోసపుమాటలంబలికి నీ గయుని విడుచుట యధర్మ్మంబు కాదా! ఇట్టి దుష్కార్యంబు నాచరించిన నరకంబు సంభవింపదా! ఇహలోకంబున వాచంబ్రా ర్థ్యంబగు నపకీర్తి ధరింపఁగలుగుదునా! కావున నాయందు దయయుంచి గయుని విడిచి యనుగ్రహించుట కృష్ణునకు యుక్తముగాదా! ఈ సంగతులు నేను చెప్పినట్లు మా బావగారితో మనవి చేయుమని" వేగవంతునకుఁ బ్రత్యుత్తర మొసంగెను. ఆమాటలు విని ధర్మ్మరాజాదుల దగ్గఱ సెలవు గైకొని వేగవంతుండు శీఘ్రముగ ద్వారకా నగరంబున కరిగి కృష్ణుని దాపు

బలుకు ద్రౌపదిల్లి యుధిష్ఠిరుని ప్రియ శాసనంబులను నర్జు నుని విధనంబు పలుకులను విన్నవించెను.

కృష్ణుడంత కోపించి "అహాహా? వేగవంతా? ఏమి! యర్జునుండింత మదించెనా! ఎదిరి బలంబును దనబలంబును గూడ తెలియంగ కున్నాడే? మేఘంబులు పర్వతంబులను దాకి గెలువ గలుగునా? కేసరితో దంతావళంబు పోరి మనుగునా! పులితోc గుండెలు గలాంతి నిలుచునా! పక్షీంద్రునితోc బన్న గంబు ద్వేషించి బ్రతుకునా! నేడీయర్జునుడు మాధముండై నాతో వాదించునా! వీడనగనెంత? వీని బలమెంత? శౌర్యమెంత? మిత్రత్వంబు కృష్ణుడనియు మహత్త్వంబు నాదనియు నా యర్జునుండెరుంగడు. కాబోలు! పర్వతంబు వాసుదేవుండని యెఱుంగలేడు దాననియు వాడిక దెలియడు కాబోలు! కావున నిప్పుడే వీనినిందగిన శాస్తి గావించెదనని పలికి యక్రూరునకు బోధించెను. అంత అక్రూరా? నీవు ధీరుడవు గంభీరుడవు. ఇంద్రుని వలె దేదీప్యమానుడవు. క్షత్రియుడవు. కార్యసాధకుండవు. రాముడీమను ఫల్గునిని పరాక్రమంబును తెలిసిన వాడవు. ఇప్పుడా యర్జునుండు మదించి శరీరంబు తెలియంగ కున్నాడు. నీవేగ యాతనికింతకంత బోధించి గయుని తోడి తెమ్ము. అయుద్ధుండు వేగిరపడినట్లు మనము తొందరపడగూడదు. సంధిమార్గంగ నప్పుడు సంగరంబు జరుపవలెను. సంధి కార్యంబులు స్పష్టపరచుకొనకున్న మనది లోపమని ప్రజలు నిందింతురు. ద్వైతవనంబునకు వేగ పొమ్ము" అని కృష్ణుడక్రూరున కానతిచ్చెను. అక్రూరుడు ద్వైతవనంబునకు దత్క్షణంబేగి ధర్మరాజు కడకేగి వారి క్షేమసమాచారంబుc దెలిసికొని

కృష్ణాదులతో మంతనించెను. ఆలోచించి "దుర్యోధనా!
కృష్ణుడు బలాఢ్యుడు. సర్వలోకములతని కధీనములై
యున్నవి. అతనికిని పరబ్రహ్మమునకు వింతయైన భేదంబు
లేదు. ఈశ్వరాదులుకూడ నాతని జయించి నిలువలేరు. దుష్ట
శిక్షణ చేయుటకును శిష్టరక్షణ చేయుటకును సాక్షాత్తు
నారాయణుండె కృష్ణరూపంబున నవతరించె. అతడు ఘనుండు.
సకలలోక గురుండు. మిమ్ములను రక్షించువాడను ధార్మికుండు.
అట్టి మహానుభావునితో నీకింత వైరమేల? కృష్ణుడు నిగ్రహాను
గ్రహసమర్థుడు కాడయా? వెఱ్ఱితలంపుల మానుము. ఆకృష్ణు
నకుఁ గోపంబు రానీయకుము. ఆకృష్ణుని యెడఁ దలలోనైనను
కపటముగఁ బ్రవర్తింపకుము. జగముందు యదు నందనునకు మహో
పకారంబుఁ గావించి నిశ్చింతనిర్భయంబుగ నున్నాడు. ఇప్పుడు
నీవిప్పటికైన నాకృష్ణుని శరణుం బొందుము. అట్లుచేసితివేని
కృష్ణుడు నీయందుఁ బరమ విశ్వాసముంచును. కృష్ణునితో
విరోధించి వ్యర్థముగా నేలచెడెదవు? అనియక్రూరుఁడు దుర్యో
ధనునితోఁ బలికెను.

అక్రూరుడు చెప్పిన మాటలనువిన్న కిరీటి "ఓయి
క్రూరా! కృష్ణుండు సర్వసామాన్యుండు కాడని తెలియుంగు
దును. అతడు మాకుఁ బరమబంధుండు. మహోదారుడు. అతని
కథలు చెప్పవలెనా! నింకను ననేక సద్గుణంబు లున్నవని
తెలియుంగుదును. అతనితో విరోధము తెచ్చుకొనుట నాకెంత
మాత్ర మిష్టములేదు. అయినను ప్రారబ్ధవశముచే వచ్చిన దీనిని
విడిచి పెట్టుటకు నామనంబొప్పుకొనక యున్నది. దైవగతి
నేమిచేయుదును? ఉత్తమవంశజుడు ధర్మమును తప్పుటకంగీ

[illegible] గదా? ధర్మార్థంబులయిన నిషిద్ధింపఁదగును గాని ధర్మంబు నిషిద్ధింపఁదగదు, ధర్మము పరలోకమిత్రము. దేహ ధనంబులు ఈలోకమున మాత్రమే మిత్రములు. పూర్వము [illegible] ధర్మజ్ఞులు తమ యార్తులను రక్షింపలేదు? వారాపదలకు [illegible]? అందుకై స్వాభిమానంబుచే నకార్యంబు లాచరించిరా? [illegible] రక్షింప శిబిచక్రవర్తి శరీరంబును గూడ గోసి యీయలేదా? రాఘవుండు రాక్షసుండగు విభీషణుని రక్షింపలేదా? పూర్వకాలంబున నట్టి ధర్మాత్ములైన శరణాగతుని శత్రువుల కప్పగించిరా? ఇంతయేల? మనుష్యుఁడైన రక్షింపలేదా? [illegible]? గుణశూన్యుండగు నీగంధర్వుని నేను విడువను. కృష్ణనియంతకు నాకు శక్తిలేక యిట్లు వచింపలేదు. అర్జునుండు [illegible] యిట్లనుచుండెనని తనయుద్దేశము నక్రూరునితో [illegible] బలికెను, పిదప నక్రూరుండు వెంటఁ దీసికొని [illegible] నుండి ద్వారకాపట్టణంబునకు వచ్చి కృష్ణునితో [illegible] జరిగినవన్ని విన్నవించెను.

అంతఁ గృష్ణుండు కోపముచే మండిపడుచుఁ జెల్లెలిని [illegible] "ఓ సుభద్రా! నీ భర్తకు నేనాచరించిన యుపకారంబులన్నియు నిపుడు మఱచినట్లు చేసినాఁడు వింటివా? గయునితో [illegible] నాతోఁ బగసాధించుటకైన నంగీకరించునటగాని [illegible] ధర్మంబున [illegible], [illegible] ధర్మజ్ఞుఁడును [illegible] యధర్మపరుఁడను గాలేదు. ఓ సహోదరీ! యీమాటలు [illegible]! నీవు [illegible] నీభర్తకడ కరిగి హితంబుపదేశింపుము, [illegible] నుండి మరలింపుము. ఈకార్యంబునకై [illegible] నిన్నుఁ గూడ పదవులకు పనుపవలసి వచ్చినది.

అట్లు చేయుట అందు విరోధం అనుచితంబని కాని నీ క్షత్ర ధర్మా- క్రమంబులకు అంకితాయనుమీ! వేగను రాము. కార్యము కాలంబునఁగ చెప్పుమని" సుభద్రతోఁ జెప్పెను.

సుభద్రయట్లు యాజ్ఞను శిరసావహించి సముద్రతీరా- గారంబుఁ దాల్చి ద్వైతవనంబున నున్న తత్తరక కలిగి తను స్మరించి నిలిచెను. అర్జునుండు సుభద్రం జూచి ఆశ్చర్య- మంది, "ఓహో దేవీ! దేవకీవసుదేవులకును, కృష్ణబలరాములకును, రుక్మిణీవారికిని క్షేమమే కదా!" యని ప్రశ్నించెను. అంతట కులము సుభద్రవిని నాథా! ద్వారకాపురవాసులతో మునవారంద- రును భోగభాగ్యంబులు గలిగి సుఖంబున్నవారు. ఎందును కొదువలేదు. కాని మీరు కృష్ణునితో విరోధింప సమకట్టుట యే- మనవారందఱకును మహాశ్చర్యకరముగను నివారకకరంబుగను ఉన్నది. పుండరీకాక్షుండు నీకు తెలియగదా. చిన్నతనంబు నుండియు నశేషాదులను నివారించిన మహామిత్రుండు. కంటికి నీ మీ మీదఁ గరుణాకటాక్షంబుల మరువని దయనహాయకుండు- పాలుత్రాగునాఁడే పూతనను సంహరించిన వీరుఁడు. చిరుత ప్రాయంబునందే శకటాసురుం బరిమార్చిన బలుండు. ధేను- కాసుర చాణూరప్రముఖుల మట్టుపెట్టిన దిట్టడు. తృణావర్తుని ద్రుక్కడించిన మేటి. కాళియ సర్పంబు నణఁగఁద్రొక్కిన శౌర్య- మేమో! కంసుని వధించిన బలశాలి. ఇతఁ డెంత పరాక్రమ వంతుఁడయినను వెరటకట్టుమందునకుఁ గానట్లు నీకతఁడు కృపాప్రాయుఁడుగఁ దోచుచున్నాఁడు గాఁబోలు. కావున మీ అందు లకు విరోధము గొప్పదైనను మైత్రియుఁ గలు గదని పెద్దలు వచింతురు కావున యిట్లు మీతో సంభాషింపు

నీకుచితమా? మీరిద్దరు విరోధించిరని దాయాదులు నిన్ను నవ్వరా? మీకింకను గౌరవులతో మహాయుద్ధము రానున్నది. అట్టియెడ సంగ్రామంబునఁ గృష్ణుని సాహాయ్యంబు లేనిచోఁ గష్టములు గెల్వ మీకు శక్యమా! ఈ గయుని కొఱకు మహా భాగ్యంబులు వీడ్ల నమకూర్చు వానితో విరోధించి దుర్యోధ నాదుల మాయావాగురం జిక్కి వారిచే ధరామండలంబు సర్వంబు విడచి యడవుల నిడుములం బడుదువా? ఈవఁగాచి నర్కుఁ జెట్టకుము. కృష్ణున నాగ్రహంబుఁ బొందించిన శత్రువు లతో చేకలించి మిమ్ములనుగంటు దిగఁ ద్రొక్కరా! కార్యముఁ చెడఁగొట్టుకొనకుము. దుర్యోధనునిచే నేకచ్ఛత్రంబుగ ధరా మండలంబు నేలింపఁడా! ఇది మనకు గోరుచుట్టుపై రోఁకటి పోటు కాదా? ఓపాండవమధ్యమా! నా హితంబులు విని గయుని విడచి కృష్ణుని సఖ్యంబును సంపాదింపుము. నేనర్ధాంగి నిగదా? వాక్యమాత్రమునకు నొసంగుము. మీరిట్టి యల్పకార్యం బులోనే కృష్ణునితో విరోధించిన నేనప్పుడు జెట్టుందును? మాపదియె యందఱు నన్ను దెప్పరా? మిమ్ములను వివేకహీను లని నిందింపరా? అట్టి కఠోరవాక్యంబుల విన్న నా వీనులు బ్రద్దలుకావా? నేనింతగఁ జెప్పుట మీరల్పపరాక్రమవంతుల రని కాదుసుడీ? బంధువిరోధమేల తెచ్చికొనవలయును" అని పలికెను. ఆ పలుకుల నాలకించి ఫల్గునుండు నీ పలుకుల యం దణుమాత్రంబుగూడ సత్యంబు లేదు. ఈ గయుండు హరి కెగ్గు గావించినట్లు తెలియంగను. ఈతఁడు నన్ను ప్రార్థింప నభయం బొసంగితిని ఈ గంధర్వుని హరి కర్పించుట గొల్లని దొడ్డిలోని గోవులను వ్యాఘ్రంబున కప్పగించుటకాదా? నేనిట్టి సత్య

మాడుదును ! ఎట్లు మహాపాతక మనుభవింతును ? పత్న్యాదు లకోఁ గోరాద భావ్యంబుగాదని క్రమము దప్పుట న్యాయమా ? నమ్మినవారికి గీడుగావించిన మిత్రద్రోహినిగానా ? ఆచంద్ర తారార్కముగ జనులు నన్ను నిందింపరా ? ఎట్లయినను గయుని రక్షించుట శాశ్వతము. చేసి చక్రపాణితోఁ బోరి గెల్చినచో ఆచంద్రతారకంబుగ నాకుఁ గీర్తి కలుగును. పోర లేక యోడినచోఁ జచ్చినవెంటనే వైకుంఠపదంబు లభించును గాదా ? శరణన్నవానిని శత్రువుల కిచ్చుటకు మాత్రము నా మనసొప్పకున్నది. ఏమిచేయుదును ? అనన్యంబునకు పెండ్లి ప్రియురాలి మాటనుఁగూడ నిరాకరింపవలెనని వచ్చినందులకుఁ చింతిల్లుచుంటినని యర్జునుండు సుభద్రతో మెల్లగఁ బలికెను.

ఓ నాథా! నీవు కృష్ణుని గొంతిగాఁ దలంచుచుంటివో! నాకేల? కృష్ణుఁడు బంధువుగదా ? నాతో సంగరంబునకు సిద్ధపడునా ? యని తలంచుచుంటివో నే నెఱుంగను. ఇంటిదీపము గదా ? ముద్దుపెట్టుకొనవఁ గాలునా ? యని పెద్దలనుదురు. అగ్ని పెకుర్కొని ద్వేషంబు గెలుపొందునా ? ఆ కృష్ణుని నీ పెకుర్కొనుట సింహంబును హరిణంబు పెక్కరించుట. పర్వతంబు వజ్రాయుధంబుతోఁ బోరుట. ఆవు వ్యాఘ్రంబును లేపుట సుమీ ? ఎదురిబలంబును నీ బలంబును నెఱుంగకున్నాఁడవు. ఇంత విరోధమేల? ఈ స్వల్పకార్యంబులో నాకుమాత్రంపు ననుభవియగూడదా ? గయుని విడువుము. కృష్ణునితో మైత్రిం గనుము. ఏకాతపత్రంబుగ నీ ధాత్రిమండలం బేలుము. అని నిశ్చయంబుగ భర్తతో సుభద్ర పలికెను,

అంత పట్టుకుంటా గ్రహించి "యోగయ్యా! ఏమి యిట్లు
ప్రలాపించుచుంటివి. నీ పెట్టినిలో మంటవో యాలోచించు
కొనుము. నీ స్థితిం తలచి మాటల నోటరాకున్న? పెద్దకుండ
పెక్కు పెట్టుకుము. తట్టు బాగడినట్లు నీయన్న నే బాగడుచుంటివి.
అతడట్టి స్వార్థచింతాదోషము గలిగింపగూడదని నీ యన్న
బాగడు కొన్నగొంటివని కాలోలు మిటమిటి పలుకుచుంటివి?
తన్ను గొప్పింత ధనవంతుండైనను ఎంత సంతోషవంతుండైనను,
ఎంత భోగశాలియైనను, గొంతలవాదరంబుగనె చూచుచుండును.
అట్టిట్టి పెద్దికొట్టము అనుభవించుచున్నను అడంతులు పుట్టి
నింత్రే బాగడుకుదు ఇది నీదోషంబు గాదు. ఇంతనేపు చను
విచ్చి నీతో మాట్లాడిన నా దోషమే! కానిమ్ము. ఇప్పుడేమి
మించినది! నీయన్న ధనవంతుండైన కాడా? ధనవంతుడై
దైన్యోగ్ర కాడా? మహాభోగ పరాయణుండైన నగుగాక!
ఇంతమాత్రకే తెలిసెను. గయ్యాళియను. నీ తక్కువ ముందుట
యాగోటకంబని తోచిన మాటోడినాటుగ నీ యదన్పలోనే
యుండవలెను; మీ పుట్టినింటవలె మాకు మహాభాగ్యంబు లేకు
న్నను అది అంతయు దినిమైనను బ్రతుకవచ్చును. పెల
కేటి నీటిని బ్రాగవచ్చును. పెనిమిటితో వేదరికంబు లేదు
గదా! ఓ వదినె! నీకే వగచెం. కూటికి మాకు లేదరికంబై
నను గుణంబునకు లేదరికంబు లేదుగదా? ఇహలోకై శ్వర్యం
బులను ఇహలోకభోగంబులను, శాశ్వతంబులని తలంచి బాంగి
పోరగిల్లుచు దప్పబ్రాగినవానివలె నశక్యంబులై అంటుచు
సత్రవర్తనంబులు చేయుచు, శాశ్వతసుఖంబులు చెడగొట్టు
కొని మహాఘోరనరకంబున బ్రుంగు పుట్టుచెట్టినగాకు. నీయన్న

ఐశ్వర్యంబులకును, నీ పరాక్రమంబులకును లొంగువాఁడను గాను. నీ యన్న యేలాగు. నిటలాక్షుండు వచ్చినను గడువ నీయను. వాఁడు వాఁడు. నీ రాయబారంబిఁక చాలింపుము. మీ యన్న బాహుబలంబుచేతనే బ్రతుకుచుంటిమను పదవి మా కిదవరకే యున్నది. కాకుంటే లోకులెల్లు చెప్పుకొనుటకు ఉంటురు? మా బాహువిక్రమంబుచే మేము బ్రతుకుచుంటిమో? మీ యన్న బలపరాక్రమంబుచే మేము బ్రతుకుచుంటిమో? యా నిశ్చయంబు నేనే తెలపలేను. అట్టి వీర వ్యవహారంబులలోనా! వారిమెుబల చాతుర్యంబులు? పో పొమ్ము. గయునీయనని మీ యన్నతోఁ గట్టిగ జెప్పుమని" సుభద్రతోఁ బలికెను.

"ఓ మహానుభావా! సర్వంబును నీకు విన్నవించితిని. నే బాలను. అజ్ఞానంబున నే నాచరించిన యపరాధంబును నీవు క్షమింపవలదా? భార్యకు భర్తయేగాదా! దేవుఁగడ. కోపంబుపశమింపుము. నీవు సర్వజ్ఞుండవు. నీకెఱుంగని నీతులుండా? నీవును గృష్ణుఁడును నరనారాయణులు. భూభారంబు మాన్ప నవతరించినవారు. దుష్టనిగ్రహశిష్టపరిపాలనంబునకు కర్తలు. కృష్ణుఁడు నీవనెడి భేదంబులేదు. ఈ దుష్టవర్తనుండగు గయుం దెగ్గుచేయుటచేఁగదా యింత సంభవించినది అని సుభద్ర యర్జునునితో" వడకువగాఁ బలికెను.

అంత ఫల్గునుండు కోపంబుఁ జాలించి, ఔరా! సిరివేశ్వరీ? పాశిహారాను యడ్డమై వచ్చినను తెలుపను. నీవిఁక దుని మెప్పించి ప్రాణదానంబుగొన్న నీయుండను నేనుగానా? సకలభాగ్యంబులచేఁ

గర్వంబుల, నైనొన్న మాటని చేసుకానా? నిర్జరేశ్వరుని గెల్చి ఖాండవంబగ్నికర్పించిన బాహుబలాఢ్యుండను నేను కానా? నా పౌరుషంబు నీకేమి ఎఱుంగుదువు? అటువంటి నీవిట్లడలు చుంటివిగాని యిప్పుడు నాకువచ్చిన భయమేమి? నిర్భయంబుగ నిదింపు మను"మని చెప్పెను

పిదప సుభద్ర "హా ప్రాణనాథా! మీకావలేమి చెప్పుడు" అన నర్జునుండు "ప్రాణేశ్వరీ! చెప్పుటకేమున్నది? గయుని రక్షించి యర్జునుని ప్రతిజ్ఞ నెరవేర్చుమనియు మేము తన ప్రాపున జీవించుచున్నారమనియు గట్టిదైన మనుష్యుల మరువవలదనియు వచింపు"మని పలుక భర్తకడ సెలవుంగొని సుభద్ర యింటికిం జనెను.

ఇంటి కరుదెంచిన సుభద్రం జూచి "ఓ సుభద్రా! దైవత వన వృత్తాంతంబు తెల్పిరయా వినుపింపు"మని శ్రీకృష్ణుం డడుగ, "ఓ యన్నా! శ్రీకృష్ణా! గయుని విడిచిపెట్టుమని నా భర్త ననేకవిధములం బ్రార్థించితిని కాని కరుణారసపూరితుం మైన మేము గయుని విడువమనియు దాను గోరినచో ప్రాణంబులనైన నొసంగుదుగాని క్రమం బతిక్రమింపమనియు నిర్భయంబుగ నానాథుండు పలికెనని" యర్జునునిచే చెప్పబడిన సర్వసంగతులును శ్రీకృష్ణునితో సుభద్ర యున్నది యున్నట్లు విన్నవించెను.

అంత శ్రీకృష్ణుండు ప్రళయకాలరుద్రుండువలె నాగ్రహించి "హా సుభద్రా! నీభర్త యింత నిర్భయంబుగం బలికె

లేదు? చాలుఁ జాలు. నీభక్తసాహసంబునకు మెచ్చితిని. ఇదే? చూడు యిప్పుడే చక్రంబుచే వానిర్భాగ్యుని ఖండింతు. నా ప్రతినకుఁ దానా యడ్డుపడు వీఁడు? ఏమి తనయొడలెరుంగక యున్నాఁడు. పావకంబునకుఁ దృణంబనగ నెంత? మధ్యాహ్న మార్తాండునకుం బ్రాలేయకణంబేపాటి? కులిశాయుధంబునకుఁ గార్పాసంబెంత? తన ప్రతిజ్ఞ యెంత? తానెంత? తన పౌరుషంబును నా పౌరుషంబును నేఁడే తెలియును. ఏమి తన కరుణాపరాయణత! నేను చేసిన యుపకారంబులు తనకిప్పుడు జ్ఞప్తికి వచ్చునా? పామునకు పాలుబోసిన, విషంబు గాకుండునా? కూడుపెట్టినప్పుడే యింత సంబరపడుచున్నాఁడు దుర్యోధనుని గెల్చి ధరాచక్రంబు గట్టిపెట్టిన నెంత గర్వించునో! కానిమ్ము. నా చక్రధారచే వానికి సద్బుద్ధి గలుగఁగలదు సహోదరీ! నీవంతఃపురంబునకు జనుము"ని పలికెను.

"ఓయన్నా! శ్రీకృష్ణా! నీకేల యీ యాగ్రహము. బిడ్డలు తప్పుచేసిన తల్లి సహింపదా! ఆయన కీర్తి నీ కీర్తి గాదా! పోనిమ్ము. ఆయన ప్రతిజ్ఞనే నీవు చెల్లింపుము. అందేమి చెడిపోవును? ఆయన నీకు ముద్దుమఱిది ఆయనను బట్టి పాలార్చుట నీకు తగునా? తాను పెంచినది విషవృక్షమేయగుఁగాక ఛేదింపఁదగునా? నీ చేతఁ బెంచిన కావమఱఁదిని నీవు వధింప వచ్చునా? కావున నోయన్నా! నన్నుం బాచిరైన నాథునిఁ గాపాడుము. అతఁడును నీతో సమానుఁడుగాని పరాక్రమ హీనుఁడు కాఁడుగదా! యుద్ధంబున జయాపజయంబు లనిశ్చయంబులు గాదా? యెవ్వరు గెల్తురో, యెవ్వరోడుదురో!

ఎవ్వరికావద సంతరించినను, గార్యము మించినతరువాత విచారించవలసినవారము మనమేకదా? యిదంతయుఁ జక్కఁగ నాలోచించి శాంతింపుము".

"అమ్మా! సుభద్రా! ఎన్ని చక్కట్లు చెప్పుచున్న దానవు, వానిన్ని చక్కట్లు చెప్పగలదానవు భర్తకేల చెప్పలేక పోతివి? స్త్రీస్వభావ మెచ్చటికి పోవును! పుట్టినిల్లని యెంతవంత విశ్వాస ముండదుగదా? పుట్టినింటవారవైశ్వర్యంబులఁ గట్టి పెట్టినను స్త్రీల కత్తింటివారియందే రాగ మెక్కుడు. సారెలు పేరుఁ చెప్పియుఁ గారెల పేరు చెప్పియుఁ బుట్టినిల్లంతయు గుల్ల చేయుదురు. పుట్టినింటివారియందు దాడువారి కేమి కార్య్య యుండును? నీ భర్తయును నీవును జల్లగా నుండుటయే నాకుఁ గావలసినది! తక్కినవారెట్లుపోయిన నీకేమి? చాలుఁ జాలు; నీ మాట కింక గట్టిపెట్టుము" ని కృష్ణుఁడు సుభద్రం గసరెను.

అంత దేవకి వచ్చి "అబ్బాయి శ్రీకృష్ణా! సుభద్ర నేమి యట్లు కసరుచుంటివి. ఎవ్వరితో చెప్పిన వారికే కోపము వచ్చును. భర్తకుం జెప్పిన స్త్రీలకుఁ బుట్టినింటి విశ్వాసమని యాతఁడనును. అన్నకుం జెప్పిన నత్తింటి స్త్రీలకుఁ బ్రేమ యని యన్న పలుకును. ఈ తగవు దీరుటెట్లు? మీరిద్దరును సుఖులరై యుండుట మాకందరకును సంతోషము. నాయనా! నామాటమైనను వినుము. ఇప్పుడా యుద్ధమని గాపాడుము. ఇప్పుడీ యుద్ధము గట్టిపెట్టుము" ని పలికెను. "అమ్మా! నా ప్రతిజ్ఞ చెల్లకున్నను నల్లుని ప్రతిజ్ఞ చెల్లిన నీకు సంతోషము. అడుగువారికి గూతురందు వాత్సల్య మెక్కువ. కూతురునిగురించి

యల్లునియందు ప్రేమ సహజముగదా! ఆ కారణంబున నీవును వారి బుద్ధులు చెప్పుచుంటివి. నీమాట వినకున్న నే నపకీర్తి నగుదును. నీవు న్యాయము దలంచవు. ఇప్పట్ల చేసెదు శ్రేయమును? నీ మాట వినిన నాకుం బ్రతిజ్ఞా భంగము వచ్చును. వినకున్న మాతృ ధిక్కారము సంభవించును. దానతో నాపవాదము సంభవించున'ని నిష్ఠురముగ గృష్ణుఁడు తల్లితోఁ బలికెను. పిదప నిట్లు చెప్పుటకును వీలులేక, "నాయనా! నీకంత కోపమేల? అల్లునకును కొడుకునకును గూడ ప్రమాదము రాకుండుటయే నా కభిమతము! నీ తక్కువయును లేదు. అల్లుని యెక్కువయును లేదు. మీ యిష్టము వచ్చినట్లాచరింపుడు మీ యిద్దఱకును భగవంతుడు మేలు చేయుగాక" అని చివాలున లేచిపోయెను. అంత సాత్యకి "అన్నయ్యా! అమ్మగారికిఁగూడ నాగ్రహము వచ్చినది. ఈ స్వల్ప కార్యంబులో నర్జునుండు మూర్ఖుడయినను మీరైన శాంతింపరాదా? పాండుకుమారులు నీకు గడు బంధుగులు. అందు ఫల్గుణుండన బహిఃప్రాణంబుగదా! అతఁడు మనకు మేనత్తకొడుకు. ఇదిగాక మన సుభద్రకు భర్త. ఇప్పుడు దారుణ యుద్ధంబు గావించిన నుభయబలంబులు క్షోభించును. ఇందెవ్వరికి భంగము వచ్చినను విచారింపవలసినవా రమ్మలు గారు. మనమే విచారింపవలయును. ఆగ్రహింపకు"మని ప్రార్థించెను. "సాత్యకీ! ఆ ఫల్గుణుండు సమరోల్లాసుఁడు. శత్రుసంహారకుఁడు. శంకరునిగూడ లెక్కింపని మొక్కలీడు. దేవేంద్రాదులనుగూడఁ దిరస్కరించువాఁడు. ఇంతవాఁడని విని నే మున్నెఱుంగుదును. పట్టిన ప్రతినను విడుట వీరునకు

నీతివాదు. కాన నీవు ఓ నిరాకరించితివి. అర్జునుని గెల్చి గయునిం దెచ్చెద. నీవు మఱియొక్కలాగున దలంపక యాదవ బలంబును యుద్ధంబునకుఁ బ్రోత్సహింపు"మని శ్రీకృష్ణుడు వచించెను. అంత సాత్యకి యన్నమాటల కద్దుకొల్పి బాలక యాదవవీరులను వృష్ణికుల యోధులను, భోజవంశోద్భవులను, అంధకాన్వయులను యుద్ధసన్నద్ధులుగ జేసెను. కృష్ణుండు వాయువు నతిక్రమించు వారువంబులతోడను, భూధరంబుల ధిక్కరించు గంధసింధురంబులతోడను, రథబృందములతోడను, ప్రాసతోమరభిండివాలకరవాలపట్టిస గదాచక్రముద్గరశూలాది మహాయుధంబులతోడను, హస్తికులతోడను, అశ్వకులతోడను, బహువిధ పదాతులతోడను, బంధుసామంతులతోడను, వివిధ వాద్యంబులతోడను గూడి ఫల్గుణుని గెలువ ద్వైతవనంబున కఱిగె.

ఇది ప్రథమ భాగము

# ప్రాణదానము

## ద్వితీయ భాగము

హస్తినాపట్టణము భూలోకంబునకు ముఖ్యాలంకారముగ నొప్పారుచున్నది. ఇది కురురాజులకు రాజధాని. మన కథాకాలంబున నీ నగరంబును ధృతరాష్ట్ర మహారాజేలుచుండెను. ఇతఁడు చంద్రవంశ సంభూతుడు. ఈ రాజశేఖరుం డొకనాఁడు సకలభూషణాలంకృతుఁడై రత్నసింహాసనంబున గూర్చుండెను. అప్పుడు కృపాచార్యుఁడు, ద్రోణాచార్యుఁడు, భీష్ముఁడు మొదలగు పెద్దలును దుర్యోధనాది కుమారులును మహారాజుతో సుచితాలాపంబులఁ బ్రసంగించుచుండిరి. అంత మునీంద్రుండగు నారదుం డచ్చటి కరుదెంచెను. అతఁడొకవేళ వీణ మీటుచుండెను. రెండవవేళ జపమాలం ద్రిప్పుచుండెను. అష్టాక్షరీమంత్రంబును జపించుచుండెను. అట్లరుదెంచిన ధృతరాష్ట్రుండు విధ్యుక్తంబుగా సత్కారంబొసంగి సవినయంబుగ నమస్కరించి యుచితపీఠంబునఁ గూర్చుండఁ జేసెను. కొల్వుకూటంబుననున్న తక్కినవారును యథోచితంబుగ నారదుని గౌరవించిరి. తరువాత "ధృతరాష్ట్ర మహారాజా! నీతనూజులు అమిత బలవంతులు. నీ రాజ్యక్షేమంబు నరయు భీష్మ ద్రోణాదులు రణప్రవీణులు, నీ మంత్రులు మంత్రకోవిదులు, నీ సేవలో నుండు సామంతులు భక్తిసంపన్నులు. సకల ప్రధానంబులు గల నీకెందునుం గొఱఁతలేదు. నీ వైభవంబులం జూడ

నాకెంతయు సంతసంబయ్యె. కాని, విచారకారణంబగు నొ కొక్కటి యిప్పుడు సంఘటిల్లెనండీ. శ్రీకృష్ణుండు గయుని నిమిత్తంబుగఁ బాండవులఁగూర్చి సేనలం గూర్చినాఁడు. ఈ యుద్ధంబును మాన్ప బ్రహ్మాదులకైన దరంబుగాదు. కావున నో సార్వభౌమా! పాండవుల కెగ్గొండంబులు రాకుండ నీవు గాపాడవలయు. నీ సైన్యంబుల నమర్చి యర్జునునకు సహాయ్యం బొనరింపుమని" నారదుండు పలికెను. "మునిచంద్రా! ఏమి యీ యాశ్చర్యంబు? కృష్ణార్జునులకుఁ బోరు సంఘటిల్లె నేమి? ఈశోదకవ్యాయంబున మెలంగు వీరిద్దఱు కలహోన్ముఖు లావలయును ఏమి మున్ను వాటిల్లనున్నదో గదా! కానిండు, తమ యాజ్ఞానుసారంబుగా మా బలంబుల నొనఁగూర్చి పాండవుల పక్షంబునం బంపి శ్రీకృష్ణుని కలహంబు గలిగింప యత్నింతునని" ధృతరాష్ట్రుం డన నారదుండు సెలవుం గైకొని వెడలిపోయెను.

పిదప ధృతరాష్ట్రుం డమ్మునిమాటలు కర్ణాదులకుఁ దెలిపి "ఓహో! భీష్మాది యోధాగ్రేసరులారా! యీ నిర్ఘాతసమా ముల కెంత చోద్యంబుగనున్నదో వింటిరా? కృష్ణార్జునులకు కలహంబు గలిగెనను మాటలు విశ్వసనీయంబులా? యని యడిగెను. ఆ మాటలు విని భీష్ముండు "రాజా! యింత సందియం బేలయున్నది? నారదుని వాక్యంబులు సత్యంబులేగాని యసత్యంబులు గావు. ప్రాణమిత్రులకుఁ గూడ నొక్కొక్కప్పుడు విరోధంబు రావచ్చును. దైవప్రయత్నం బెప్పుడు దప్పదు గదా. మీరాశ్వేతవాహనునకు సాహాయ్యం బాచరింపవలయు జాడ నీకుఁ దగవారుగారు. మున్ను విచిత్రరథుండను గంధ

దృష్టిని గెల్చి దుర్యోధనుని వధించినవారు పాండవులుగా శోభిల్లుని నిలిచెను. అంత ధృతరాష్ట్రుండు నమ్రదచిత్తుండై యోగాభ్యాసయోగి మోదాగ్రేసరులైన, దుర్యోధనాది పుత్రశతంబునకును, భీమ బలంబులతోడ శైత్యసంబున నాశి పాండవులకు పరిపూర్ణ సాహాయ్యం చేసెదచి కృష్ణునకు చెలిమిలను పట్టుచనకు జయంబును కలిగింపుచును నిరాగ గించెను ఆ పలుకుల విని దుర్యోధనుండు "అహా! సేతునే దలంచిన కార్యంబులన్నియు సఫలంబులయినవి అంతట్టియును నెన్నదించుచున్నారుండరు. కృష్ణుండు పాండవపక్షంబున చూచుచు ఉండగ పాండవుల జయింపగలుగుదుమా? ఉండవలెనా యను నిశ్చయ సందేహంబుల మధ్యమున మునుగుచు తేలుచుండెను. ఇప్పుడు పాండవులకు సంపూర్ణ సాహాయ్యం బాచరించు చుండగ కృష్ణుని చూచెద. తరువాత ససహాయులయిన పాండవులను జక్కంబోని పదుల్లు కృతిలోనం జయింత రాజ్యంబు నిష్కంటకంబుగ నేలుదును. కృష్ణుని తోడు లేక కదా పాండవులకు నెరుప్రతిష్ఠలు కలిగినవి కావున సమయమును కల్పనప్పుడె యీకృష్ణునికి బంపెదను. ఇప్పుడు పోషించిన మరి యొకప్పుడైనను నాకు బంపసాధ్యంబు కాదు. ఈకృష్ణుం జూచినం బాండవులు దిక్కుమాలిన పశువులగుదురు ఈకృష్ణుండు మాయావి. పక్షపాతపరాయణుండు. అసత్యంబులకుం జంకడు. సోదరయోగమున్న సెన్నియసత్యంబులయిన వాడును. పరోప కారాగంబున్నచో సత్యవాదినని ప్రకటించుచుం చెప్పుచు న్యాయకర్తవలె నటించుచుండును. పరాభవాతమున్న శీఘ్ర ఆరమోన్నతోజనము ఆశ్రయించువార ఆరోగ్యంబును

న్యాయంబును దూరమందుంచి ద్రోహంబునకొడిగట్టి వారిని రక్షించుచు ఆశ్రయించనివార లుత్తమోత్తములయినను వారి కష్ట నష్టాపకారంబులొనర్చును. ఇతని కాశ్రయమే ప్రధానంబు. న్యాయాన్యాయంబు లప్రధానంబులు అందిన నిట్టును తెలుసుకొని వాదంబులం బెట్టుకొనుము ఇతనికడ మానాభిమానంబులు పూర్ణానుస్వారంబులు. నీవుండినఁ బాండవులెట్టి ప్రాపోష్యంబునైనం జేసి గెలిపించజాలవు కావున, ముందుగ నీవునే తరలిపో కృతార్థుండవగుదువు" అని తనలోఁ దాను సంతసపడుచుండెను. మఱియు ద్రోణ భీష్మ కృపాచార్యాది కౌరవాగ్రేసరులును. కర్ణశకునులును సహోదరులును, మగధ, మళయాళ, బర్బర, కురు, కళింగ, త్రిగర్త, కొంకణ, కుంకణ, కోసల, శూరసేన, సుదేష్ణ, సాళువ, యవనయుగంధర, సౌరాష్ట్ర, పాండ్య, పుళింద, చోళ, చేది, మరాట, మహారాష్ట్ర, గౌళ, అంగ వంగ, కళింగ, కేకయ, అవంతిక, కుంతల, ఘూర్జర, కేరళ, కాంభోజ, గాంధార, కాశ్మీర, గౌళ దేశాధీశ్వరులును దోడరాగఁ గామాశ్వంబాదిరథంబులు మ్రోగుచుండఁ దెలుపకొక్కలి ధాయగల యశ్వములతోడ విరాజిల్లుచున్న చామీకర రథంబు నధిరోహించి, సకలాస్త్ర ప్రశస్తంబయి యుదయాద్రిపైనున్న సూర్యబింబంబు చందంబున వెలుంగుచు సారథి రథంబును దోలఁ వేదండపురంబునుండి ద్వైతవనంబునకరిగె.

రారాజు వచ్చినసంగతి తెలిసి ధర్మరాజాదు లెదురేగి గౌరవించిరి దుర్యోధనుండు ధర్మరాజు పాదపద్మంబులకు మ్రొక్కెను. ధర్మరాజు రారాజుం గౌగిటం జేర్చుకొని దీవిం

చెను. తక్కిన పాండవులందఱును దమతమ తారతమ్యములను తెలిసి చందనాదిద్రవ్యసమర్పణంబుల సలిపిరి. ధర్మరాజు భీష్మాదులకు నమస్కరించి గౌరవించెను. అందఱు సుఖాసీనులయిరి.

ధర్మ:—తమ్ముఁడా! దుర్యోధనా! హస్తినాపురంబున బంధుమిత్రపరివారముతో ధృతరాష్ట్రమహారాజును సుఖులే కదా?

దు:—అన్నా! ధర్మనందనా! దైవానుగ్రహంబున నందఱును సుఖులుగ నున్నారు. మీరందఱు సుఖసంతోషంబులతో నున్నారుగదా?

ధర్మ:-తమ్ముఁడా! మహాపదలం బడక యీ యడవులఁ బశుపక్ష్యాదులను స్నేహించుచుఁ గంధమూలఫలాదులం దిని యథోపవాసంబులం జేయుచున్నారము. ఇది యిట్లుండ గోరుచుట్టుపై రోకటిపోటుచందంబున వీరవీరుం డగు కృష్ణుఁడు మాతోడ విరోధించినాఁడు.

దు:—అన్నా! తెలిసితిని. మీపైఁ గృష్ణుండలిగెనని విని పురమునం గల భూపతులం గూర్చుకొని భూరిబలాఢ్యులగు ద్రోణభీష్ములఁ దోడుకొని మీకు సహాయ్యంబొసఁగ వచ్చితిని. కృష్ణుండీ యరణ్యంబునకుఁ గోరికరుదెంచిన మట్టుపెట్టెదము. శత్రువులు మీపైఁ గత్తికట్టిన నేనెట్లు సహింపఁగలను? మాకొక యాపద సంభవించిన మీరును, మీకొక కష్టంబు సంభవించిన మేమును గాపాడుట భావ్యంబుగదా?

ధర్మ:—దుర్యోధనా! నీవు సుగుణాఢ్యుండవు గావున నిట్లాచరించితివి తక్కినవారిట్లాచరింతురా? దాయాదుల యెడ

దృష్టిం జూచెద. చిన్నయునహింపఁగలఁడు? చేరువనిలిచి చూచుచుం డాడుటం జేయునాతనొకంగరు. నీచాతుర్యమునకు మెచ్చితిని. ఆపదలయందుఁ దోడుకై వచ్చినవాఁడే బంధువులు. మేము నీవు మ్మని తలఁపక యుపకారం బాచరింపఁ ననుదేంచితివి. నీవు కులవర్ధనుండవు. నీపాటివాఁడెందయినఁ గలఁడా? అన్న దమ్ముల వలెయుండవలెను.

ఇట్లు మాటలాడుకొనుచుండ భీముండు "ఓరీ! దుర్యోధనా! ఎంతవాఁడవురా? కృష్ణుండు మాకు మిత్రుండును. నీవు మిత్రుండవువా? ధర్మరాజమాయకుండగుటచే నిన్నిట్లు పొగడుచున్నాఁడు. కులనందీపకుండవుగావు. కులపాంసనుండవు. నాకుఁ గోపమాగకున్నది. ఇగదచే నీతలపై నొక్క దెబ్బ వేయుదునా! ఒక్క దెబ్బచే రెండుచెక్కలగును ఏమి! పుఱ్ఱెట వికలంబగును, దైని బెల్లంబునుంచుకొని మాటలాడుచుంటివి. ఈ ధర్మరాజు తప్ప నిన్ను నమ్మువాఁడు నెవఁడు?" అని తనలోఁ దాననుకొనెను

ఇంతలో బలరామసాత్యకులుభయపార్శ్వంబులఁ దెలంగఁ బ్రద్యుమ్న పుష్కరులొక వంకఁ గ్రాల నుచ్చైశ్రవంబుల మించు హయంబుల నొప్పారు చామీకరస్యందనంబుల నధిష్ఠించి జయ జయారావంబు లాచరించుచు, వందిమాగధబృందంబు బిరు ప్రశస్తులం దనర దిగ్గజంబులు గజగజవణంకఁ గులాచలంబులు కంపించునట్లు వల్లభాడ నిశాచరారక్తింబులు గజులు దప్పు మదుసమూహంబులుదుల్లసుత్తవారణబృంహితధ్వానంబు లును, హయహేషాఘోషంబులును, రథనేమిధ్వానంబులును, బోరుతులుంబులఁ బగులఁజేయ దైన్యతరఘోషూత్కోలుపురంబుం

ములు మిన్నుముట్ట త్రైలోకాక్రాంతంబయి యమాలయాక్రాంతములు
గర్జితధనుర్జ్యానాదంబులు దిశలనిండ, భటాట్టహాసంబులు
పిక్కటిల్ల, భేరీమృదంగ, శంఖ, కాహళనానావాద్యనాదంబులు
ప్రళయ మేఘగర్జనంబులు గాని చక్రధరుండు కురుబలంబులు
సంహరించె; సుందర కురుకాంతామంగళంబులును, రాజపుత్ర
రక్తంబులును, పార్థివంబుల శిరఃకపాలములును, నశించి, కురు
వరాంగంబులు నేలఁ గర్దమమయంబులుగా నిల్చె. జలధరశ్యా
మలాంగుడు పుండరీకాక్షుండు యదువృష్ణి భోజాంధక మహావీరులా
యోధవీరాగ్రగణ్యులయి నీలాయుధంబులం దాల్చి సోదరాగ్ర
జ రథాధ్యాయులయి బలభద్రప్రముఖులును, ప్రద్యుమ్నాదికుమార
వర్గంబును శ్రీకృష్ణమహాబలంబులగు భటాళులును కయ్యంబున
శైత్యవనంబుఁ బ్రవేశించి యంభోనిధులు ఘూర్ణిల్లఁ శాంఖ
జన్యంబు పూరించె.

ధర్మరాజు పాంచజన్యారావంబు వినిని కృష్ణసంధర్శ
నంబునకు వచ్చి గౌరవింప. "ఓ ధర్మరాజా! మీరు బలంబు
గాని యుద్ధంబునకు రండ"ని కృష్ణుండు ధర్మనందనునితోఁ
బలికెను. పిదప ధర్మనందనుండు భీమార్జునులతోడను తమ్ములం
తోడను "కృష్ణుండు సంగరంబునకరుదెంచె"నని చెప్పి మీరును
యుద్ధంబునకు సంసిద్ధులు గండ"ని హెచ్చరించెను.

అన్నపలుకుల నాలకించి యర్జునుండు పాశుపతాదివ్యసంగిన
దానురక్తులగు సోదరులం దాల్చి యాశ్వరుని మెప్పించి స్వీక
రించిన పాశుపతాస్త్రంబు చేతం దాల్చి పితామహుని సంతోష
పెట్టి గైకొన్న గాండీవంబును భుజాదండంబుఁ జేర్చి దేవేంద్ర
దత్తంబయిన దేవదత్తంబును హస్తాగ్రంబున ధరించి.

యదుష్వైశ్వ్రేవంబులయందు తురంగంబుల బూన్చిన రథంబు నధిష్ఠించి "హరిచే దురంబునఁ బరాభవంబుఁ బొందక విజయంబుఁ బొంది మరలుము" ని ధౌమ్యుండొసంగిన యాశీర్వాదంబు స్వీకరించి, గడగడవడంకుచుఁ జెదవులఁగఱ్చుచు వెలవెల బోవు చతుర్థుఁ బడియున్న గయునిగాంచి "అడియుము" మని ధైర్యో క్తులం బల్కి తనయందు మ్రొక్కియుండినట్టి యా గయునిఁ బోయుటకున దీవించి యుద్ధసన్నద్ధుండయి యుండెను.

అంతఁ బాంచాలి ఫల్గుని జూచి "నాథా! నేలయేలిన విధంబున కృష్ణసేనలు ద్వైతవనంబునంతం గప్పినవి. శ్రీ కృష్ణుండు మనకుఁ గొంగుబంగారంబు ముందరిముత్తెంబు మూట ప్రక్కనున్న తంగేటిజున్ను. ఇప్పుడితఁడు మనపై గరుణచే నిచ్చటి కరుదెంచినాఁడు. మీరు గూరంగూర్మిగాఁ గుడుచుచు ధార్తరాష్ట్రులొనరించిన దారుణకృత్యంబులచేఁ దప్పరాని యాపదలం బొందుచు నీయరణ్యాంతరంబు దిరుగు చున్నారు మనపాలిటివిధి మనకిట్లుగావించె. ఇప్పుడు మన శ్రీ కృష్ణుఁడె దిక్కునుడీ? అతనితో విరోధంబు మనకంత శ్రేయ స్కరంబుగాదు కాన నిదంతవరకునకు గంధర్వు నర్పించి శుభం బులం గనుఁడు స్త్రీచాపల్యంబుచే నిట్లుపదేశించితిని గాని మీకెఱుంగని ధర్మంబులు లేవుకదా?" యని నుడివెను.

ఇట్లుపదేశించిన ద్రౌపదింజూచి "పాంచాలీ! యనేకంబు లగు పరీక్షలతోఁ గృష్ణుండు నాతోడ సంగరంబునకు వచ్చిన గానిమ్ము. నేనావంత భయపడను. నేను కృష్ణునకు భయపడి గంధర్వునొసంగినఁ బ్రాణులు నన్నుఁ బాపాత్ముండనుగఁ జూడరా? కృష్ణునియెడ నాకెంతభక్తి యున్నను సత్యంబును దప్ప నా

మనం బంగీకరింపకున్నది. కావున నా దివ్యాస్త్రంబులచేఁ గృష్ణుని సంగరంబునఁ బరాభవించెద. నీ వెవ్వఁడవు? వట్టిమాటలచే నీగయుని వదులుదువా? ఈ క్షత్రవంశసంజాతుం డసత్య మాడునా? అసత్యంబుఁ జెప్పువాఁడు బ్రాహ్మణుండయినను జండాలునికంటె నధముండు. ఈశ్వరానుగ్రహంబునఁ బొందిన దారుణాస్త్రంబులు నాకు లేవా? వీనిచేఁ దప్పక కృష్ణుని జయింప, చూడు. రేపటిదినంబు"అని ఫల్గునుండు కార్యము ధైర్యంబు చెప్పెను.

తరువాత భీష్మ ద్రోణాశ్వత్థామలును దుర్యోధనాదులును సకలదేశాధీశ్వరులును సమరోన్ముఖులయి తోడరాఁగ పవనోదరు లయిదుగురు రథగజ తురగపరివారంబులతోఁ గదనంబునకుం గదలిరి. ధర్మరాజు విజయంబను శంఖంబునూదె భీముండు పౌండ్రకంబును బూరించె ఫల్గునుండు దేవదత్తంబును బట్టె. నకులసహదేవులును ఘోషమణిపుష్పకంబులనూదిరి. ఈ శంఖధ్వనుల నాలకించి కృష్ణుండు పాంచజన్యంబుం బూరించె. ఆ సమయంబున సకలదిశలుం బగిలె తారలురాలె సప్తసముద్రంబులు ఘూర్ణిల్లె మహీమండలంబెల్లఁ గంపించె. కులపర్వతంబులు నేలంగూలె అప్పుడుభయబలంబులు వీరసంబులాడుచు, నార్పుచుఁ జెడబొబ్బలిడుచు నట్టహాసంబులం జేయుచుఁ గాల్బలంబులు గాల్బలంబులతోడను, రథికులురథికులతోడను, హస్తులు హస్తులతోడను, అశ్వికు లాశ్వికులతోడను ద్వంద్వయుద్ధంబుఁ జేయుచుండగ ధూళిపరాగంబు నభోమణిం గప్పి యనేకవ్యసనాకరంబులచేఁ దడిసి యడఁగె.

ఆ ద్రోణాభిషేకంబులో నొక్కవీరుని పెక్కండ్రు చుట్టి-
ముట్టి యుక్కడగించుచుండిరి. కొందఱు వెనుకంజవేసిన శత్రు-
వుల ధనువుల్ముఱచుచుండిరి. మఱికొందఱు భటులు వైరుల మఱుము
చుండిరి. ఇంకఁ గొందఱు పగఱశిరంబులఁ బగులగొట్టుచుండిరి.
కొంతమంది ఎదుర్కొని వైరుల మోదుచుండిరి. మఱికొంత
మంది విరోధుల బరాభవించుచుండిరి. ఇంక కొంతమంది ప్రత్య-
ర్థుల ద్రుంచుచుండిరి. కొందఱు శాతుల గూల్చుచుండిరి.
ఇట్టి యాహవ కోలాహలంబులు మహాసంగరము సలుపుచుండ
భీష్ముండును, కృపుండు, దుర్యోధనుండును, కర్ణుండును
మురహారునిపై సుగ్రశరంబుల విసరిరి. ఆ శరాఘాతంబులచే
సురంబులు పగిలి శిరంబులు చిట్లి హారంబులు జారి నిలువం
జాలక పొలుగొత్తి చుయ్యుచుఁ బరుగొత్తి యదువల్లభుని
మోల వెలిచినవి. అప్పుడు మురాంతకుండు యదుసైన్యంబుల
నిలువరించి సేనావిభుండయి అస్త్రశస్త్రంబులతోడ రథంబు
రప్పించి కురుసైన్యంబులఁ జుట్టుముట్టడించె. అట్లు ముట్టడించి
కృష్ణుండు రథంబుల ఖండించె. రథికులం బరిమార్చె. సారథుల
బట్టి సంహరించె గజంబుల నఱ్ఱించె. కాల్బలంబులఁ గూల్చె.
పెక్కండ్రు యోధుల వధించె హయంబుల మడియించె ఈ
సైన్యంబులఁ జీకాకుపఱచిన మూకల నడంచె అట్లు విజృం
భించుచున్న శౌరింగని కురుబలంబులు నిలువంజాలక కౌరవేం
ద్రుని శరణంబునవి దుర్యోధనుండంత తయ్యెంకరాకారుండై
దారుణాస్త్రంబులచే పుండరీకాక్షుని వక్షంబుఁగాఁ దఱచెను.
కృష్ణుండాఘాతంబున కోర్చి యుఱుక యాని బాధితాఫ్ను గను
ధూపతిని దక్షిణపు నొప్పించెను. దుర్యోధనుని పోటుంజ్ఞాత.

దమ్ముగను దివ్యశరాసనంబుల ప్రయోగించె. ద్రోణుండు దివ్యా-
స్త్రంబులను వేసె. కృష్ణుడు విపులశరంబుల విరచె. కర్ణుండు
మార్గణావర్షంబులు ప్రవహింపజేసె. ఈ శరాసారంబుచే
చెదురలేదు కృష్ణుండు పూచిన మోదుగువృక్షంబువలె
శోభిల్లుచుండె. కోపమ్మున దుర్యోధనుం జూచి "ఓరీ
దుర్యోధనా! ద్రౌపది వస్త్రాపహరణము చేసితివా? నీ పాపము పండెను
నీకింక విజయమెక్కడిది? ఏల వచ్చితివి? ఈ పాపమ్ము ప్రాణం
బులం గాపాడలేమమ్ము సమరభూమినుండి మరలుము. మరలి
యున్న నిజే ఈ శరంబుచే నీ శిరంబు త్రుంచెద"నని పలుకుచు
దుర్యోధను నెదుర్కొనెను. తరువాత దుర్యోధనుండో "గోపా
లకా! ఘోషకుండవుగాని నీతో సంగరంబు సలుప వాకు
సిగ్గగుచున్నది. దైవయుక్తిపాకంబున నేమి చేయుదును? అని
పలుకుచు ఘోరనారాచంబులు కృష్ణుని శరీరంబు నందుమోపె.
అంతట కృష్ణుండు రారాజును దక్షారథిని ద్రెళ్ళనేయవంత
రారాజును తమ్ములును గోపించి భరింపదుర్వారుండైన కృష్ణునిపై
బహు ఘోరశరంబుల నవ్వ నారాయణుండగు వారిని నరికి
వేసె. కురుబలంబులు గినిసి పాండవులపై వెల్లువలై వచ్చె.
ప్రోత్సాహమున్న పుత్రులును అహంకారోద్రేకులై విక్రమించి
కవలపై శరవర్షంబును గురిపించిరి. వారును కోపించి పర
శరాసారంబును వారించి వారి బలంబుల నేలబడనిచ్చి ఆ కౌరవు
లపై కొన్ని శరంబులు గుమ్మరించిరి. శాంతనవుండును ప్రవర
యుమను గినిసి బాహ్యకద్వంద్వవచ్చి మాద్రీపుత్రుని శరంబం
దుంచిన గా లోగనలు దర్పితులై బలరాముని పై నిశితాస్త్రం-
బులు గూర్చిరి. బలరాముండు ప్రళయకాలయముండువలె

అతిథవిల్లి మాద్రీకుమారుం డాదిశూరులఁ దుష్టుని యముఁగ
తొనర్చి విముచ్యరులత్యైరువంత వారిపౌరుషంబుల నీటు గావిం
చిరి.

అంత భీముండు ఉగ్రుండయి కవలకుఁ దోడై నిలిచి బల
రామకృష్ణుల నొప్పించి తత్పరథులను వారువంబులం దునిమె.
కృష్ణుండు భీముం జూచి "ఓహో వృకోదరా! పౌరుషకరుడెంచి
తివా! ఇది బ్రాహ్మణులనింట్ల తిను తిండిగాదు కందనము
సుమీ!" యని రొమ్ములు పొడుముగునట్లు పిడికిటం బొడిచె. ఓరీ
గొల్లవాడా! వెఱ్ఱిగొల్లనీకి వీరధర్మంబు లేమి తెలియునురా?
యిదే నా పిడికిటిపోటున నీ తెలుపణగింతును. శాలాతుండు
ప్రాపమువచ్చినను విన్ను విడువనుజూమీ యని వృకోదరుండు
దిండహ్యమాన మానసుండయి ప్రళయకాలాంతకాకారుండై
గదాధరుండై కమలాతురథంబు మీదికి లంఘించి వెట్టుగతుర
నాతనివతంబున నొక్కపోటు పొడిచె. దానికిం జలింపక నూధ
వుండు భీముని యురంబును చెడిదంబగు శక్తిచే నొవ్వవేసె.
భీముండు భిన్నశతుండై ప్రముక్కు నిలువనోడి రణంబువిడిచి
పోవంగాలాడక యున్న బలరామసాత్యకులు సింహనాదంబులు
చేయుచు వచ్చి భీమునిపై నిశితాశుగంబులఁ బ్రయోగించిరి.
భీమసేనుండు వానినన్నింటి నొక్క మహోగ్రతల్లంబువం
దునిమి సాత్యకిశిరంబును గదచే మోదె. ఆ గదాఘాతంబుచే
సాత్యకి మూర్ఛితుండై ధరణిపైఁ ద్రాలె. మూర్ఛితుండైన
సాత్యకిం జూచి యమ్యగాగ్రుండు బకారాతిశిరంబుఁబట్టి
పెనంగె. అప్పుడు కృపాశ్వత్థామార్జునులు భీమునకుఁ దోడై
చండకాండంబుల రామకృష్ణ సాత్యకులపైఁ బ్రయోగించిరి.

తరువాత శ్రీకృష్ణుండు సక్రోధుండై పార్థుపై కాంక్షతముల
గుఱుతించుము "నీచుఁడా? యింత తారతమ్య మెఱుంగకుంటి
వేమి? కౌరవాధీశ్వరుండు భీమునకు గరళముఁ బెట్టించినప్పుడు
రక్షించినవాఁడెవ్వఁడు? పావనింపాము లేక గఱపించినప్పుడు
బ్రోచినవాఁడెవ్వఁడు? లక్క యిండ్ల విస్ఫులింగములనుండి యింగ
లంబంటించువాఁడు కాపాడినవాఁడెవఁడు. రాజసభం దాం
ద్రౌపది శోకలోలయింది పరాభవించినవాఁడు మాన భంగము
గాకుండ రక్షించినవాఁడెవఁడు అప్పుడు రక్షించుటకు నేను
బంధువుఁడనా? ఆ నాఁడు మీ పౌరుషంబు లేదయ్యెనని. ఆనాఁడు
నేఁడు పౌరుషంబినాఁడు గలిగెనేమి ఆపదలం గడచితినని గర్వించు
చుంటివా? ఓరి విశ్వాసహీనుఁడా! ఇప్పుడు నాపై కత్తి గట్టె
నాఁడవేమి? ఇంకను దుర్యోధనుని గెల్వ సర్వమహామండలంబు
నీ కర్పింపఁ దలఁచియున్నది పురోభివృద్ధికరంబగు గలిగించుకొన
కుండు ఇంతవాఁడవని తెలిసితే ముందే మేలుకొనకుండుగా
ఉండ నిల్లును గట్టి బెట్టియు లేక వనవాసులవలె సరణ్యంబున
నున్నవాఁడే నీవాఁడయ్యెటుండె. మహారాజ్యంబున్న వెంట బ్రతుక్క
పడుదువో? నీకంటె దుర్యోధనుండె వేయిమడుంగులు మేలి
యని యనిపించుకొనుచున్నాఁడు ఏమి చూచుకొన్న గర్వము?
తండ్రి లేక వర్తించుచుంటివిగాని నీ పౌరుషంబనగ యెంత? నీబల
మనెంత? అగ్నిపై కరుదెంచు మిడుతవలెదేలోకేలో పోయెద
వపు. ఆలంబులాలించి గయునొసంగి మామేలుంగై కొమ్ము"
మని పలికెను. పిదప విశ్వరూపందమ్ముతుం జూచి "ఔరా
దేవకీనందనా! మాకు కోపకారంబులు సలిపి మోహాచరించితివి.
ఇంతు నందియుండేమి! నీ యుపకారంబులు నే నెన్నటికి మఱు

నను నీ పల్లంబు మాకు ముఖ్యంబు. నీవు త్రిలోకవన్నుతుఁడ వు. భక్తవత్సలుండవు. నీపై నా కణుమాత్రము వైరము లేదు. నేను నిరాశ్రయుండనో, నిర్వాసహీనుండనో కానో? సర్వజ్ఞుండవగు నీవెఱుంగవా? గంధర్వుండు నీకొంగు వట్టుకొని శరణంబు నీవెఱుంగుదుగదా?" అయ్యారుకుండను, "గాపాడు"మని గయుండు ప్రార్థించె. నీదయచేతనే యాతనిని రక్షించెదనని నాధాన మునసరించితిని. కరుణాప్పక తగవానికై నను గాపాడుట క్షత్రియధర్మంబుగదా? ధర్మమెఱుంగక గయుని నీకొప్పగి నచో "గర్వితకయ్యంబునకుం భయపడి మాధవునకు గంధర్వు నొసంగె"నని యవనీశ్వరులెల్లరు నగరా? ఆచంద్రార్కంబుగఁ బాండువంశంబు నవకీర్తిపాలుం గావించిన యపాత్రుండను గానా? నాకీనోపకారంబుఁ గావించి కీర్తిప్రకాశ్ని యొసంగిన నీవే యపయశంబు నాకుఁ గావింప పాపాలింతువా? యీ గయుండు గంధర్వుండుగాని లోకాపకారంబు నాచరింపు ప్రకారాతకుండుగాఁడు.

ఓభక్తపాలా! అస్మద గంధర్వాదులు నీకత్యంతభక్తులు. ఎఱుంగక నీకాతండెగ్గు గావించుగాక? నీవు క్షమింపవలదా? పరోపకారంబు పుణ్యంబు కొఱకును పరాపకారంబు పాపంబు కొఱకును గాదా? ఈగంధర్వుని ఖండింప నీకుఁ బాడియా? నీర జాక్షా! ప్రాణభయంబున వచ్చినవాని ననుగ్రహించి రక్షింపకుం డుట నీకను చితంబుగదా? ఓలోకాధీశ్వరా! పాండుభూపాలుని పాదంబులోన నీ ప్రాపునే మేమునమ్మి యున్నారము. నీ తోతుఁలోకనెంత వాఁడను? నీవెంత బలాఢ్యుండవైన నీకింత మహాకోపకారికైనను నధర్మంబునకుఁ బాలొగ్గ్నుఁ నే నంగీక

చింతుడవై అధర్మంబున కంగీకరించినంత మాత్రంబున మాకు
శాంతివహించ నేమిటి తగునా? అధర్మంబునకే యొడంబడిన మాకు
సంతోషం బేల? ఈ కంతమూలఫలంబులం దినియుపవసించి శేషా?
సుకుమార్యయంబునకు తగంబడిన ద్రౌపది మాన సంరక్షణంబు
నీవు భావించవలయునా? మేము కాపాడుకొనగలేమా? ఆధర్మం
బున గాని రాజ్యంబు సంపాదింపకున్న కొనమా? ఈ రాజ్యం
బును భోగభాగ్యంబులు శాశ్వతంబులా? ఈ దర తెలివ్వని
తో నం గూడవచ్చునా? నీవు ధర్మజ్ఞుండవు కావా? గోబ్రాహ్మణు
నీవు రక్షింపలేవా? భయార్తులను రక్షించుట నీకు ధర్మము కాదా?
ధర్మంబున సమర్థుండవై సతోషంబుగ ప్రాణంబులైనను పోవు
నుగాని గయునిమాత్రము విడువను" అని వినయంబుతో
నుత్తరం బొసంగెను.

ఓ కేశవా! అర్జునా! యీ నేర్పును మానుము. ఈ
వినయంబు వినయింపుము ఈ నయగారంబులు చాలింపుము. ఈ
మోటకంబులు గట్టిపెట్టుము. ఇవన్నియు కేవలంబు గనిపింపవు
నీవధర్మంబునకు మరికొల్పవాడవా? నీవు ధర్మంబు పాల
రించువాడవా? చుట్టమని యించుకంత చూడముమీ"? అని
కృష్ణుండర్జునితో నొవ్వంబలికెను.

అంతధర్మజుండు గ్రుడయి "ఓ కృష్ణా! నీవు చెప్పిన
దంతయు నిజమె. పార్థివులకు బంధుత్వంబుతో పనిలేదు.
ధర్మంబునకు మిత్రము. అధర్మంబమిత్రము. ధర్మంబునిలుప
బంధువులతోనైనను విరోధించుట క్షత్రియునకవశ్య కర్తవ్యము.
నిన్ను గూర్చియైనను మేము నేర్పుకొనవలదా? ధర్మసంస్థాప
నంబుకొరకు నీవెంతమంది బంధువులతో విరోధింపలేదు.

ధర్మంబుతో విరోధించి నీతో సఖ్యంబు సంపాదించుటకంటె ధర్మస్నేహంబు సంపాదించి నీతోఁగలహించుట నాకుమేలు. నీవుమాత్ర వేదోపకారంబుల నాచరించుట మిమ్మిట్లు ధర్మంబునకుఁ బురికొల్పుటకాదమి? అధర్మంబునకుఁ బ్రోత్సహించుటని మేమెఱింగిన మున్ను నీ యుపకారంబుల మేము పేక్షింపక దేయుందుము. శ్రీకృష్ణా? యింత యధర్మపరుండవై తి వేమిరా? ఇంతకుని శ్రీకృష్ణా యుండాచరించిన యపచార మేమి? నీవు జానువకర్తృత్వంబిచ్చుచున్నట్లా కఁబెఱుంగునా యేమి? అతని దాసినాతడు పోవుచున్నాఁడు, ప్రతిప్రాణిసహజంబయిన విషేవసంతోసర్పువాఁడు అది దైవవశంబునసిద్ధించినది: నీతో నిలింబవనంబునని సంకల్పించి యూతఁడుమి పైనా? ఇందాతని తప్పిదంబేమి? కాకతాళీయంబున కాఁడేమిచేయఁగలఁడు. సర్వజ్ఞుండవని స్వాతిశయంబొక్కటి తక్క యింతు నీవెఱిం గిన న్యాయంబేది? వచింపుము. నీకాశ్రయించుట ప్రధానంబు గాని యితరంబు ప్రధానంబుకాదు నీవతపాతముగాల ఆశ్ర యించినవానివిషయంబున నెన్నియపర్ధంబులవయినన్నాడి యెన్ని యక్రమంబులైన నొనర్చి యక్రమంబు క్రమంబని యనిపించె దవు ఆశ్రయించనివానివిషయంబున క్రమంబయిన సక్రమం బని సాధించెదవు ఆశ్రయించినవాఁడు దుర్మార్గుండయినను చేపట్టి రక్షించెదవు ఆశ్రయించనివాఁడు సన్మార్గుండయినను పట్టి పాలార్చుదు. ఆశ్రయించుటనే శాశ్వతంబువుగాని సన్మార్గ దుర్మార్గంబుల నించుకంత పరిగణింపవుగదా? ఇదేమి ధర్మము? నిన్నుఁ గొల్చుచున్నవాఁడు దేవుఁడా? నిన్నుఁగొల్వనివాఁడరా క్షసుఁడా? ఇంత ధర్మవిరుద్ధం బెందయినం గలదా? ఇంకనైనం

గన్నఁ దెలుపుము. న్యాయాన్యాయంబులఁ బక్కక వినుమిప్పుం డున్న యన్యాయంబులే లయుద్ధంబెదవు. మహాపాతకంబే సంపాదించుకొనెదవు. ఈ గయుని వధించుటకు నిశ్చయమగ నీ యంతరాత్మ యంగీకరించినదా? ధర్మంబనకుంగాని యన్యంబుఁ గొల్పెదా? నీవకార్యంబుల నాచరించుటయేగాక యితరులచేఁ గూడఁ జేయింపఁదలంచితివా? నేను నీమాయావాగురం జిక్కి యధర్మకార్యంబులకు సిద్ధపడు వెఱ్ఱివాఁడను గాను. నీయంతవాఁ డను గాకున్నను గొంచెము భుజశక్తి కలదు. నీయస్త్రంబుల వంటివి గాకున్నను నాకును గొన్ని యస్త్రంబులు గలవు. నిన్ను జయించి ప్రతిజ్ఞానిర్వహణంబయిన జేసికొందును. నీకు సంగరంబున నోడి వీరస్వర్గంబునైన వార్తింతును. నీచే మృతి నొందుటకంటె వేఱొక ధన్యత నాకుఁ గలదా? కావున నేఁడి ఘుట్టియునను గయునిమాత్రము విడువ"నని కృష్ణునితో నిర్భయంబుగఁ బలికెను.

అంత కృష్ణుం "డోరియర్జునా? నీకు యుద్ధవాదమే కావలయునా? కార్యవాదము నంగీకరింపవా?" యని యడుగ "శ్రీకృష్ణా! ధర్మశాస్త్రము కానిచోఁ గార్యవాదమే కావలయును. ధర్మశక్తిలేకయున యుద్ధవాదమే చేయుదు"నని ఫల్గుణుండు నిష్కంపయంబుగఁ బలికెను.

కృష్ణుండంత ప్రళయకాలాగ్ని రోచిష్ణుండై "ఓరీ పాపీ! కాచికొమ్ము"నియర్జునిపైఁ దీవ్రతరగంబుల ప్రయోగించుచు గండశైలుండంబుల ఖండించె నరదంబుల నెలంగూల్చె. సైన్యంబుఁ జీకాకుపఱచె. అర్జునుఁడు కృష్ణుని విజృంభణం

బును దత్తనిన్యంబుల యాశ్చర్యంబులను జూచి సమ్మోహనా-
స్త్రంబు వేసె. దానం జేసి శత్రుయోధులెల్ల తన్మయులై
నేలంకూలి మూర్ఛిల్లె. వారి యాగ్రహించి గాంధర్వా-
స్త్రంబు వేయ ఫల్గునుండు ... స్త్రంబు వేసె. కృష్ణుండు ...
... ప్రయోగింపఁ గన్పడి గరుడాస్త్రంబును ప్రయో-
గించె. అద్భుతం యాగ్నేయాస్త్రంబు వంపఁ వారదల మధ్య
ముండు వారుణాస్త్రంబుఁ ప్రయోగించె. ద్రోణసుతుం
డాగ్రహోగ్రుఁడై దేవతలు కూడ భయంకరమైన సర్పబం
ధము వాయుదుగ్రుండై చండకాండంబుల వాన్ క్రిందునిచె.
అంత ద్రోణనందనుఁ బ్రహ్మాస్త్ర ప్రయోగంబుఁ జేయ విజయుం
డా అస్త్రప్రయోగంబుఁ జేసె ఆ పోరాడ వార్ధులు కలకం
బారె. వసుధ కంపించె. నక్షత్రంబులు ఆకాశమునుండి రాలె.
దిగంతమార్తాండులు మార్గంబులందొలంగె. పిదప అశ్వత్థామ
నారాయణాస్త్రంబు వింటసంధించి "యో ఫల్గునా! నేను
రానియున్నాఁడవా? యనె నీ దర్పంబు వినంతుమువో, కర్ణుం
పోనంగిన పాశుపతంబేది? శిక్షాంబలు నంగిన దివ్యాస్త్రంబు-
లేవి? నీ సమర్థత యేది? నీ పరాక్రమంబేది? నీ కీర్తి ...
లేవి? నీ యస్త్రనిపుణత యేది? యీ యస్త్రంబును గాచికొన్న
నీవు పురుషుండవే? యని నారాయణాస్త్రంబును ఫల్గునునిపై
వదలె. అనంతర మా ఫల్గునుండు వైష్ణవాస్త్రంబునకు అంతక
కృష్ణుని సుదీర్ఘ దండం ... మంత్రంబుచ్చరించి బ్రహ్మశిరో నామ
కంబును గాండీవంబున సంధించి "ఓ కృష్ణా! ధర్మంబు ...
... గను ... నాయన్న ... దర్మస్వరూపుండేని,
మా యమ్మ కుంతీదేవి సత్యంబుగఁ బతివ్రతయేని యీ మహా

శరం చేయుదగుఁగాక యని వదలె. ఒకసారి కృష్ణుఁ డోడిపోవుచుండెను. కృష్ణుఁడు పడినప్పుఁ డర్జునుఁడు దుఃఖించుచుండెను. ఫల్గుణుండు పడినప్పుడు కృష్ణుండు విచారించుచుండెను కృష్ణార్జును లిట్లు జయాపజయంబులలో మునిగి క్షోభించుచుండిరి.

కృష్ణుండంతఁ గోపించి కిరీటీ! యర్జునా! నీవు ప్రధనంబున ఘనుండవు శస్త్రకుశలత్వంబున జాణవు నాకలోకంబునఁ బొచ్చినఁ బోత్తువుగాక. త్రిదశనాథుండు ప్రోచిన ప్రోచుఁగాక? ఆ శివుండు నీకు వరంబు లొసంగిన నొసంగుఁగాక? నాగలోకంబునకేగిన నేగుదువుగాక? యీ చక్రము నిన్ను సంహరింపక పోదు. ప్రాణంబుల విడుతువా? గయునివిడుతువా? అని చక్రంబు చేతందాల్చె అర్జునుండో చక్రహస్తా! నీ చక్రధారకు భయపడుదునా? మేనం బ్రాణంబులున్నంతవఱకు గయుని విడుతునా? అని పాశుపతంబుఁ గేలందాల్చె.

ఆసమయంబున సదాశివుండు దయారస భరితుండై యీ వీరాళి వీరుల పోరు నివారింపఁదలంచి వ్యాఘ్రచర్మాంబరావృతశరీరుండును, భస్మానులిప్తగాత్రుండును, రుద్రాక్షమాలికాధరుండునై నరనారాయణుల నడుమ నిలిచి పుండరీకాక్షుని ముఖంబు వీక్షించి "ఓయీ గోపాలవల్లభా! నీకు ఫల్గుణుండు ప్రాణసఖుండు నీవాతనిం బెంచినవాఁడవు. వానిపై నిగ్రహించుట ధర్మమా? సాహసింపకుము. నీకు గారాబు చెల్లెలు సుభద్ర యొక్క పతియేకదా? యీకష్టమువచ్చినయెడ సుభద్రకాధికలుగును. కావునకు మేలుకాదు నీవెఱుంగని నీతిశాస్త్రంబులు లేవుకదా? నీవఖిలలోకాధీశ్వరుండవు. సృష్టిస్థితిలయంబులకు మూలాధారుండవు. సజ్జనరక్షకుండవు దుర్జన

డతకుండవు. భూభారంబును మాన్పనవతరించిన పరమపురుషుం
డవు నీకును నాకును భేదంబులేదు ఈసర్వస్థావిమనతోఁద
సమానుఁడు ఈతని పరాక్రమ ప్రతిజ్ఞలకు మెచ్చుకొనుట
మనకు ధర్మముగా"దని గరుడధ్వజుని మృదుమధురవచనంబుల
స్తుతించి యర్జునుం జేరఁబిలిచి "ఓ ఫల్గుణా! నీప్రతిజ్ఞాప్రభావం
బులకు నేనును శ్రీపతియు మెచ్చినారము నీకుంగావలసిన వరంబు
లంగోరుము" అని యత్యాదరంబునం బలికె.

అంత ధనంజయుండు మృత్యుంజయునకేక విధంబుల
స్తుతించి "ఓ గౌరీ నాథా! యితఁడు వరంబు లెవ్వియుఁ గోరను.
గయుని రక్షింపఁ బ్రతిజ్ఞ యొనర్చితిని నా ప్రతిజ్ఞ నెరవేరునట్లు
వరంబొసంగు" మన "ఓ యర్జునా! యీగయుని శ్రీకృష్ణుని
పాదంబులకు మ్రొక్కించి శరణని యనిపింపుము" అనినుడి
చెను. తరువాత నర్జునుండు తన యంబులపొదిలో దాచిన గయుని
వెడలఁబిలిచి శౌరిపాదంబులకు మ్రొక్కించి "ఓ కమల
నాభా! గయుని రక్షింపు" మని కోరెను. పిదప రాధామనోహరుం
డు పార్థుని వీక్షించి సంతోషభరితుండై గంధర్వవిభుని కరంబుఁ
గరంబునం జేర్చి "ఓ గయా! యీశ్వరుండును దేవేంద్రాది సుర
లును మెచ్చ నిన్ను రక్షించితిని. నమ్ముము. భయంబును వద
లుము తొల్లియట్లు నీవు దొర్పలన్ [illegible]చే విల్లసురలు మెచ్చసంతో
షంబుతో గంధర్వ సముదాయంబులఁగూడి మెలంగుము.
పెక్కు నేండ్లు సుఖసంతోషంబులతో జీవింపు" మని యభయం
బొసంగెను గయుండు కృష్ణుని యనుగ్రహంబునకు సంతో
షంబు నొందియాతని పాదపద్మములకు నమస్కరించి కళకళ
నవ్వు చు లేచెను అపుడు సర్వత్రా సత్యసంధతకు సంతోషిం

చి యింద్రాది దేవతలు పుష్పవర్షంబు గురిపించిరి. చిత్రజారాతి సంతోషించి యింద్రనందనుం జూచి "ఓ సత్యవ్రతా! పార్థా! యింకొక్క వరంబడుగు" మన నాఫల్గుణుండు మ్రొక్కి "ఓ చంద్రశేఖరా! యింక వరంబులం గోరుటకు మా ధర్మనందనునికి నధికార మొసంగుఁడ"ని ప్రార్థించెను. గంగాధరుం డంతకు నమోదించి "ఓ ధర్మనందనా! నీ ధర్మంబునకు సంతసించితిని. నీకొక్క కోర్కె నిడుదును గోరు" మనఁ బాండవాగ్రజుండు సంతోషించి "ఓ గౌరీనాథా! యీ వనమునా వసిం గూలిన యఖిల జంతువులు జీవించునట్లు వరంబొసంగు" మని ప్రార్థించెను. శంకరుండట్లు వరంబొసంగ నిద్ర మేల్కాంచిన విధంబున నఖిల జంతువులు లేచి రాగ ధర్మతనూజుండు చోద్యమంది కృష్ణుని యంతికంబున నిలిచె. పార్థుండు పారిచరణ సరోజంబులకు మ్రొక్కి లేచి యనేక విధంబుల సన్నుతించె. ముకుందుండింద్రనందనుం గనుంగొని మందస్మిత వదనారవిందుండయి కౌఁగిటం జేర్చుకొని "ఓ యర్జునా! నీ బలపరాక్రమంబులకు మెచ్చితిని. నీ సత్యసంధతకు సంతోషించితిని. నీ ధైర్యంబున కానందించితిని. ఇంక కొంతకాలమునకుఁ గురుపతికిని మీకును ఘోరం బగు పోరు రానున్నది. అందు నీ సాహస ధైర్యంబులెంత విఖ్యాతింపఁగలవో యని యీ కపట యుద్ధంబును గల్పించితినిగాని మఱియొండుగాదు సుమీ! అనినుడివినఁ బార్థుండమితానంద భరితుండై "కృష్ణా! యిదియంతయు నీ యనుగ్రహమే కాని వేఱుకాదని పలికెను.

అప్పుడింద్రుఁడుఁ ముప్పిరిగొను హర్షంబునఁ దేవతలయు నిందీవించి దివికేఁజనిరి. పద్మసంభవుఁడు పార్థుని ప్రతిజ్ఞకు

52



సంతసించి యాతని యనేకవిధంబుల వినుతించి సత్యలోకంబున కరిగె. శంకరుండు కృష్ణునిస్తుతించి పార్థునిదీవించి కైలాసంబునకుం జనియె. అచ్యుతుండు పాండునందనులం, దాంబాలినాదరించి ధర్మనందనునకురహస్యంబుగ నాగతానాగతంబులం గొన్ని యెఱింగించి "మీకింక శుభంబుగలుగును. వగకుదంబయుంటు"దని యానతిచ్చి సకలసేనాసమేతుండయి బలభద్రాదులతో ద్వారకానగరంబుఁ బ్రవేసించె. ధర్మరాజు రాజుని గురుభీష్మాదులను యథార్హంబుగా గౌరవించి యనుపవారును హస్తినాపురంబునకుం జనిరి. గయుండు పార్థునిపాదపద్మంబులకు సాగిలిమ్రొక్కి "యోమహానుభావా! బ్రహ్మేంద్రాదుల కశక్యంబయిన సాహసంబాచరించి నాప్రాణంబుల గాపాడి నీప్రతిజ్ఞ నెరవేర్చుకొంటివి" నియనేక విధంబుల స్తుతించి పాండునందనుల సెలవుగైకొని బంగారుతేరు నధిరోహించి మణిపురంబున కరిగి తొల్లియట్లు సకలబంధువులతోడను దారపుత్రులతోడను సుఖించుచుండె ధర్మనందనుండింద్రనందనుని సాహసంబునకును యదునందనుని యనురాగంబునకును సంతోషించి ధౌమ్యాదులోసంగు నాశీర్వాదంబులం బొందుచు ద్రౌపదితోడను దమ్ములతోడను ద్వైతవనంబున సుఖంబుగనుండె.

6. జనులారా! లోకంబులం గొందఱు బంధుజనానురాగంబు చేతనో? యాశ్రితపక్షపాతంబుచేతనో? భోగపరాయణతచేతనో ప్రాణభీతిచేతనో? భార్యాభయంబుచేతనో? మఱియేయితర కారణంబులచేతనో? ధర్మంబును బరిత్యజించి యధర్మంబును నాశ్రయించి నోటికివచ్చినన్ని యసత్యంబులం

బలుకుమఁ జేతికివచ్చినన్ని యర్థంబుల వ్రాయుచునన్యాయంబులం జేయుచు సజ్జనాపకారంబుల నొనర్చుచు నశాశ్వతతుచ్ఛసుఖంబులకు కలవడియపకీర్తి నార్జించుకొనుచుందురుగదా? యీయుద్ధమునఁ దట్లు గాక సర్వసమర్థుండగు బంధువులోనయిన విరోధించి ప్రాణంబులఁదృణప్రాయంబుగఁ బరిత్యజింప నిశ్చయించుకొని సకలభోగనిదానంబగు రాజ్యంబునందు మనంబు పోనీయక సత్యంబునే నమ్మి "యతోధర్మ స్తతోజయ" యను నార్యోక్తిని విశ్వసించి ధర్మంబును వదలక నమ్మిగయుని ప్రాణంబులఁ గాపాడి ప్రతిజ్ఞానిర్వహణంబును గావించుకొని యీశ్వరాది దేవతలచే గౌరవింపఁబడి శాశ్వతయశోధనంబు నార్జించె. సత్యంబును దప్పకుండుటచేతనేగదా నేటి వఱకు నర్జునుండు త్రిలోకంబులనిట్లు కీర్తింపఁబడుచున్నాఁడు కాన దుర్జనులవలెఁ గాక సజ్జనుండగు నర్జునుండువలె సత్యంబు నందాదరంబుంచి మీరును శాశ్వతకీర్తినిం బడయుదురుగాక!

స మా ప్త ము